భగవద్గీత

సంగీతం : ఘంటసాల

గానం : ఘంటసాల

* పార్థాయప్రతిబోధితాం భగవతా నారాయణేనస్వయం

వ్యాసేనగ్రథితాం పురాణమునినా మధ్యేమహాభారతమ్

అద్వైతామృతవర్షిణీమ్ భగవతీం అష్టాదశాధ్యాయినీం

అంబత్వామనుసందధామి భగవద్గీతే భవద్వేషిణీమ్||

భగవద్గీత మహాభారతము యొక్క సమగ్ర సారాంశము.

భక్తుడైన అర్జునునకు ఒనర్చిన ఉపదేశమే గీతా సారాంశము.

భారతయుద్ధము జరుగరాదని సర్వవిధముల భగవానుడు

ప్రయత్నించెను. కానీ, ఆ మహానుభావుని ప్రయత్నములు

వ్యర్థములాయెను. అటుపిమ్మట శ్రీకృష్ణుడు పార్థునకు సారథియై

యుద్ధరంగమున అర్జునుని కోరిక మేరకు రథమును

నిలిపెను. అర్జునుడు ఉభయ సైన్యములలో గల తండ్రులను,

గురువులను, మేనమామలను, సోదరులను, మనుమలను,

మిత్రులను చూచి, హృదయము ద్రవించి.

నకాంక్షే విజయం కృష్ణ న చ రాజ్యం సుఖానిచ ।

కింనోరాజ్యేన గోవింద కింభోగైర్జీవితేనవా||1-32 ||

స్వజనమును చంపుటకు ఇష్టపడక నాకు విజయము

వలదు, రాజ్య సుఖము వలదు అని ధనుర్బాణములను క్రింద

వైచి దుఃఖితుడైన అర్జునుని చూచి శ్రీకృష్ణ పరమాత్మ...

శ్రీభగవానువాచ ।

అశోచ్యానన్వశోచస్త్వం ప్రజ్ఞావాదాంశ్చ భాషసే ।

గతాసూనగతాసూంశ్చ నానుశోచంతి పండితాః ||2-11||

దుఃఖింప తగని వారిని గూర్చి దుఃఖించుట అనుచితము,

ఆత్మానాత్మ వివేకులు అనిత్యములైన శరీరములను గూర్చిగాని,

నిత్యములు, శాశ్వతములు అయిన ఆత్మలను గూర్చిగాని

దుఃఖింపరు.

దేహినోఽస్మిన్యథా దేహే కౌమారం యౌవనం జరా ।

తథా దేహాంతరప్రాప్తిర్ధీరస్తత్ర న ముహ్యతి ||2-13||

జీవునకు దేహమునందు బాల్యము, యౌవనము, ముసలి

తనము యెట్లో మరొక దేహమును పొందుట కూడా అట్లే కనుక

ఈ విషయమున ధీరులు మోహము నొందరు.

వాసాంసి జీర్ణాని యథా విహాయ నవాని గృహ్ణాతి నరోఽపరాణి|

తథా శరీరాణి విహాయ జీర్ణాన్యన్యాని సంయాతి నవాని దేహీ ||2-22||

మనుష్యుడు ఎట్లు చినిగిన వస్త్రములను వదలి నూతన

వస్త్రమును ధరించునో, అట్లే ఆత్మ జీర్ణమైన శరీరమును వదలి

క్రొత్త శరీరమును ధరించుచున్నది.

నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావకః |

న చైనం క్లేదయంత్యాపో న శోషయతి మారుతః ||2-23||

ఆత్మ నాశనము లేనిది ఆత్మను శస్త్రములు ఛేదింపజాలవు,

అగ్ని దహింపజాలదు. నీరు తడుపజాలదు, వాయువు

ఆర్పివేయను సమర్థము కాదు. ఆత్మనాశనము లేనిది.

జాతస్య హి ధ్రువో మృత్యుర్ధ్రువం జన్మ మృతస్య చ |

తస్మాదపరిహార్యేఽర్థే న త్వం శోచితుమర్హసి ||2-27||

పుట్టినవానికి మరణము తప్పదు. మరణించినవానికి

జన్మము తప్పదు. అనివార్యమగు ఈ విషయమును గూర్చి

శోకింపతగదు.

హతో వా ప్రాప్స్యసి స్వర్గం జిత్వా వా భోక్ష్యసే మహీమ్ |

తస్మాదుత్తిష్ఠ కౌంతేయ యుద్ధాయ కృతనిశ్చయః ||2-37||

యుద్ధమున మరణించినచో వీరస్వర్గమును పొందెదవు.

జయించినచో రాజ్యమును భోగింతువు. కావున అర్జునా!

యుద్ధమును చేయ కృతనిశ్చయుడవై లెమ్ము.

కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన |

మా కర్మఫలహేతుర్భూర్మా తే సంగోఽస్త్వకర్మణి ||2--47||

కర్మలను ఆచరించుట యందే నీకు అధికారము కలదు

కాని, వాని ఫలితముపైన లేదు. నీవు కర్మఫలమునకు

కారణము కారాదు. అట్లని కర్మలను చేయుట మానరాదు.

దుఃఖేష్వనుద్విగ్నమనాః సుఖేషు విగతస్పృహః |

వీతరాగభయక్రోధః స్థితధీర్మునిరుచ్యతే ||2-56 ||

దుఃఖములు కలిగినప్పుడు దిగులు చెందనివాడును,

సుఖములు కలిగినప్పుడు స్పృహ కోల్పోనివాడును, రాగము,

భయము, క్రోధము పోయిన వాడును, స్థితప్రజ్ఞుడని చెప్పబడును.

ధ్యాయతో విషయాన్పుంసః సంగస్తేషూపజాయతే |

సంగాత్సంజాయతే కామః కామాత్క్రోధోఽభిజాయతే ||2-62 ||

విషయవాంఛలను గూర్చి సదా మననము చేయువానికి,

వాని యందను రాగమధికమై, అది కామముగా మారి చివరకు

క్రోధమగును. క్రోధము వలన అవివేకము కలుగును. దీనివలన

జ్ఞాపకశక్తి నశించి దాని ఫలితముగా మనుజుడు బుద్ధిని కోల్పోయి

చివరకు అరోగతి చెందును.

ఏషా బ్రాహ్మీ స్థితిః పార్థ నైనాం ప్రాప్య విముహ్యతి |

స్థిత్వాస్యామంతకాలేఽపి బ్రహ్మనిర్వాణమృచ్ఛతి ||2-72 ||

ఆత్మజ్ఞానపూర్వక కర్మానుష్టానము, బ్రహ్మప్రాప్తిసాధనము

కలిగిన జీవుడు సంసారమున బడక, సులైక స్వరూపమైన

ఆత్మప్రాప్తిని చెందగలడు.

శ్రీభగవానువాచ ।

లోకేఽస్మింద్వివిధా నిష్ఠా పురా ప్రోక్తా మయానఘ ।

జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్ ॥ 3-03 ॥

అర్జునా! ఈ లోకములో ఆత్మానాత్మ వివేకముగల, సన్యాసు

లకు జ్ఞాన యోగము చేతను, చిత్తశుద్ధిగల యోగీశ్వరులకు

కర్మయోగము చేతను, ముక్తి కలుగుచున్నదని సృష్టి ఆదియందు

నాచే చెప్పబడియున్నది.

అన్నాద్భవంతి భూతాని పర్జన్యాదన్నసంభవః ।

యజ్ఞాద్భవతి పర్జన్యో యజ్ఞః కర్మసముద్భవః ॥3-14 ॥

అన్నము వలన జంతుజాలము పుట్టును. వర్షము వలన

అన్నము సమకూరును. యజ్ఞము వలన వర్షము కలుగును.

ఆ యజ్ఞము కర్మ వలననే సంభవమగును.

ఏవం ప్రవర్తితం చక్రం నానువర్తయతీహ యః ।

అఘాయురింద్రియారామో మోఘం పార్థ స జీవతి ॥3-16 ॥

పార్థా! నాచే నడుపబడు ఈ లోకము అను చక్రమును బట్టి,

యెవడు అనుసరింపడో, వాడు ఇంద్రియలోలుడై పాపజీవను

డగుచున్నాడు. అట్టివాడు వ్యర్థుడు, జ్ఞాని కానివాడు సదా

కర్మల నాచరించుచునే ఉండవలెను.

యద్యదాచరతి శ్రేష్ఠస్తత్తదేవేతరో జనః ।

స యత్ప్రమాణం కురుతే లోకస్తదనువర్తతే ||3-21 ||

ఉత్తములైన వారు దేని నాచరింతురో, దానినే ఇతరులును

ఆచరింతురు. ఉత్తములు వేనిని ప్రమాణముగా అంగీకరింతురో

లోకమంతయు దానినే అనుసరించును.

మయి సర్వాణి కర్మాణి సంన్యస్యాధ్యాత్మచేతసా ।

నిరాశీర్నిర్మమో భూత్వా యుధ్యస్వ విగతజ్వరః ||3-30 ||

అర్జునా! నీ వొనర్చు సమస్త కర్మలనూ నాయందు సమర్పించి

జ్ఞానముచే నిష్కాముడవై, అహంకారము లేనివాడవై

సంతాపమును వదలి యుద్ధము చేయుము.

శ్రేయాన్స్వధర్మో విగుణః పరధర్మోత్స్వనుష్ఠితాత్ ।

స్వభావనియతం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్ ||18-47 ||

చక్కగా అనుష్ఠింపబడిన పరధర్మము కన్న, గుణము

లేనిదైనను స్వధర్మమే మేలు. అట్టి ధర్మాచరణమున మరణము

సంభవించినను మేలే. పరధర్మము భయంకరమైనది. ఆచరణకు

అనుచితమైనది.

ధూమేనావ్రియతే వహ్నిర్యథాదర్శో మలేన చ ।

యథోల్బేనావృతో గర్భస్తథా తేనేదమావృతమ్ ||3-38 ||

పొగచేత అగ్ని, మురికిచేత అద్దము, మావిచేత శిశువు

యెట్లు కప్పబడునో, అట్లు కామముచేత జ్ఞానము కప్పబడి

యున్నది.

యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత ।

అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్ ||4-7 ||

పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్ ।

ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే ||4-8 ||

ఏ కాలమున ధర్మమునకు హాని కలుగునో, అధర్మము

వృద్ధినొందునో, ఆయా సమయములయందు శిష్టరక్షణ, దుష్టశిక్షణ, ధర్మ సంరక్షణముల కొఱకు ప్రతీయుగమునా అవతారము దాల్చుచున్నాను.

వీతరాగభయక్రోధా మన్మయా మాముపాశ్రితాః ।

బహవో జ్ఞానతపసా పూతా మద్భావమాగతాః ||4-10 ||

అనురాగము, భయము, క్రోధము వదలి నాయందు మనస్సు లగ్నము చేసి, ఆశ్రయించిన సత్పురుషులు జ్ఞానయోగము చేత పరిశుద్ధులై నా సాన్నిధ్యమును పొందిరి.

యే యథా మాం ప్రపద్యంతే తాంస్తథైవ భజామ్యహమ్ ।

మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ సర్వశః ||4-11 ||

ఎవరెవరు యేయే విధముగా నన్ను తెలియకోరుచున్నారో వారిని ఆయా విధములుగా నేను అనుగ్రహించుచున్నాను కాని, ఏ ఒక్కనియందును అనురాగముకాని, ద్వేషముగాని లేవు.

యస్య సర్వే సమారంభాః కామసంకల్పవర్జితాః ।

జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం తమాహుః పండితం బుధాః ||4-19 ||

ఎవని కర్మాచరణములు కామ సంకల్పములు కావోయెవని

కర్మలు జ్ఞానమను నిప్పుచే కాల్చబడినవో, అట్టివానిని పండితులని

విద్యాంసులు పల్కుదురు.

బ్రహ్మార్పణం బ్రహ్మ హవిర్బ్రహ్మాగ్నౌ బ్రహ్మణా హుతమ్ ।

బ్రహ్మైవ తేన గంతవ్యం బ్రహ్మకర్మసమాధినా ||4-24 ||

యజ్ఞపాత్రము బ్రహ్మము, హోమద్రవ్యము బ్రహ్మము, అగ్ని

బ్రహ్మము, హోమము చేయువాడు బ్రహ్మము, బ్రహ్మకర్మ సమాధి

చేత పొందదగు ఫలము కూడా బ్రహ్మమనియే తలంచవలయును.

శ్రద్ధావాన్ లభతేజ్ఞానం తత్పరః సంయతేంద్రియః ।

జ్ఞానం లబ్ధ్వా పరాం శాంతిమచిరేణాధిగచ్ఛతి ||4-39 ||

శ్రద్ధ, యింద్రియనిగ్రహము గలవాడు జ్ఞానమును పొందుటకు

సమర్థుడగును. అట్టి జ్ఞాని ఉత్కృష్టమైన మోక్షమును పొందును.

ఇది భగవద్గీతయందు బ్రహ్మవిద్యయను యోగశాస్త్రమును

శ్రీకృష్ణుడు అర్జునునకుపదేశించిన విషాద, సాంఖ్య, కర్మ, జ్ఞాన

యోగములు సమాప్తము.

****

శ్రీభగవానువాచ ।

సంన్యాసః కర్మయోగశ్చ నిఃశ్రేయసకరావుభౌ ।

తయోస్తు కర్మసంన్యాసాత్కర్మయోగో విశిష్యతే ||5-2 ||

కర్మ సన్యాసములు రెండునూ మోక్షపోపాన సాధనములు.

అందు కర్మ పరిత్యాగమున కన్నా, కర్మానుష్ఠానమే శ్రేష్ఠమైనది

బ్రహ్మణ్యాధాయ కర్మాణి సంగం త్యక్త్వా కరోతి యః ।

లిప్యతే న స పాపేన పద్మపత్రమివాంభసా ||5-10 ||

ఎవడు ఫలాపేక్ష కాంక్షింపక బ్రహ్మార్పణముగా కర్మల

నాచరించునో, అతడు తామరాకుకు నీటిబిందువులు అంటని

రీతిగా పాపమున చిక్కుబడడు.

జ్ఞానేన తు తదజ్ఞానం యేషాం నాశితమాత్మనః ।

తేషామాదిత్యవజ్జ్ఞానం ప్రకాశయతి తత్పరమ్ ||5-16 ||

ఎవని అజ్ఞానము జ్ఞానము చేత నశింపబడునో అతనికి

జ్ఞానము సూర్యునివలే ప్రకాశించి పరమార్ధతత్వమును జూపును.

విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని ।

శుని చైవ శ్వపాకే చ పండితాః సమదర్శినః ||5-18||

విద్యా వినయసంపన్నుడగు బ్రాహ్మణునియందును

శునకము శునక మాంసము వండుకొని తినువాని యందును

పండితులు సమదృష్టి కలిగి ఉందురు.

శక్నోతీహైవ యః సోఢుం ప్రాక్శరీరవిమోక్షణాత్ ।

కామక్రోధోద్భవం వేగం స యుక్తః స సుఖీ నరః ||5-23 ||

దేహత్యాగమునకు ముందు యెవడు కామక్రోథాధి

అరిషడ్వర్గములు జయించునో, అట్టివాడు యోగి అనబడును.

యతేంద్రియమనోబుద్ధిర్మునిర్మోక్షపరాయణః ।

విగతేచ్ఛాభయక్రోధో యః సదా ముక్త ఏవ సః || 5-28 ||

ఎవడు ఇంద్రియములను జయించి, దృష్టిని భ్రూమధ్యమున

నిలిపి ప్రాణాపాన వాయువులను స్తంభింపజేసి, మనస్సును,

బుద్ధిని, స్వాధీన మొనర్చుకొని, మోక్షాసక్తుడై యుండునో అట్టివాడే ముక్తుడనబడును.

భోక్తారం యజ్ఞతపసాం సర్వలోకమహేశ్వరమ్ ।

సుహృదం సర్వభూతానాం జ్ఞాత్వా మాం శాంతిమృచ్ఛతి||5-29 ||

సకల యజ్ఞ తపః ఫలములను పొందువానిగను, సకల

ప్రపంచ నియామకునిగను, నన్ను గ్రహించిన మహనీయుడు

మోక్షమును పొందుచున్నాడు.

యం సంన్యాసమితి ప్రాహుర్యోగం తం విద్ధి పాండవ ।

న హ్యసంన్యస్తసంకల్పో యోగీ భవతి కశ్చన ||6-2 ||

అర్జునా సన్యాసమని దేనినందురో, దానినే కర్మయోగ

మనియు అందురు. అట్టి యెడ సంకల్పత్యాగమొసర్వనివాడు

యోగికాజాలడు.

యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్య కర్మసు ।

యుక్తస్వప్నావబోధస్య యోగో భవతి దుఃఖహా ||6-17||

యుక్తాహార విహారాదులు, కర్మాచరణము

గలవానికి ఆత్మ సంయమ యోగము లభ్యము.

యథా దీపో నివాతస్థో నేంగతే సోపమా స్మృతా ।

యోగినో యతచిత్తస్య యుంజతో యోగమాత్మనః ||6-19||

గాలిలేనిచోట పెట్టిన దీపము నిశ్చలముగా ప్రకాశించు

లాగుననే మనోనిగ్రహము కలిగి ఆత్మయోగమభ్యసించిన వాని

చిత్తము నిశ్చలముగా నుండును.

సర్వభూతస్థమాత్మానం సర్వభూతాని చాత్మని ।

ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః ||6-29||

సకలభూతములయందూ సమదృష్టి కలిగినవాడు, అన్ని

భూతములు తనయందును, తనను అన్ని భూతములయందును

చూచుచుండును.

శ్రీభగవానువాచ ।

అసంశయం మహాబాహో మనో దుర్నిగ్రహం చలమ్ ।

అభ్యాసేన తు కౌంతేయ వైరాగ్యేణ చ గృహ్యతే ||6-35||

అర్జునా! ఎట్టివానికైననూ, మనస్సును నిశ్చలముగా నిల్పుట

దుస్సాధ్యమే. అయినను దానిని అభ్యాసవైరాగ్యములచేత

నిరోధింపవచ్చును.

యోగినామపి సర్వేషాం మద్గతేనాంతరాత్మనా ।

శ్రద్ధావాన్భజతే యో మాం స మే యుక్తతమో మతః ||6-47||

అర్జునా! పరిపూర్ణమైన విశ్వాసముతో నన్నాశ్రయించి

వినయముతో ఎవరు సేవించి, భజింతురో వారు సమస్త

యోగులలో ఉత్తములు.

మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్యతతి సిద్ధయే ।

యతతామపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్త్వతః ||7-3||

వేలకొలది జనులలో ఏ ఒక్కడో జ్ఞానసిద్ధి కొరకు

ప్రయత్నించును. అట్లు ప్రయత్నించిన వారిలో ఒకానొకడు

మాత్రమే నన్ను యదార్థముగా తెలుసుకొన గలుగుచున్నాడు.

భూమిరాపోఽనలో వాయుః ఖం మనో బుద్ధిరేవ చ ।

అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతిరష్టధా ||7-4||

భూమి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము, మనస్సు,

బుద్ధి, అహంకారము అని నా మాయాశక్తి యెనిమిది విధములైన

భేదములతో ఒప్పియున్నదని గ్రహింపుము.

మత్తః పరతరం నాన్యత్కించిదస్తి ధనంజయ ।

మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ ||7-7||

అర్జునా! నా కన్న గొప్పవాడుగాని, గొప్పవస్తువుగాని,

మరేదియూ ప్రపంచమున లేదు. సూత్రమున మణులు గ్రుచ్చ

బడినట్లు ఈ జగమంతయు నాయందు నిక్షిప్తమై వున్నది.

పుణ్యో గంధః పృథివ్యాం చ తేజశ్చాస్మి విభావసౌ ।

జీవనం సర్వభూతేషు తపశ్చాస్మి తపస్విషు ||7-9||

భూమియందు సుగంధము, అగ్నియందు తేజము, యెల్ల

భూతముల యందు ఆయువు, తపస్వులయందు తపస్సు

నేనుగా ఎరుగుము.

దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా ।

మామేవ యే ప్రపద్యంతే మాయామేతాం తరంతి తే ||7-14||

పార్థా! త్రిగుణాత్మకము, దైవసంబంధమగు నా మాయ

అతిక్రమింపరానిది. కాని నన్ను శరణుజొచ్చిన వారికి ఈ

మాయ సులభసాధ్యము.

చతుర్విధా భజంతే మాం జనాః సుకృతినోఽర్జున ।

ఆర్తో జిజ్ఞాసురర్థార్థీ జ్ఞానీ చ భరతర్షభ ||7-16||

ఆర్తులు, జిజ్ఞాసువులు, అర్థకాములు, జ్ఞానులు అను

నాలుగు విధములయిన పుణ్యాత్ములు నన్నాశ్రయించుచున్నారు.

బహూనాం జన్మనామంతే జ్ఞానవాన్మాం ప్రపద్యతే ।

వాసుదేవః సర్వమితి స మహాత్మా సుదుర్లభః ||7-19||

జ్ఞానసంపన్నుడైన మానవుడు అనేక జన్మములెత్తిన పిమ్మట

విజ్ఞానియై నన్ను శరణమునొందుచున్నాడు.

అంతకాలే చ మామేవ స్మరన్ముక్త్వా కలేవరమ్ ।

యః ప్రయాతి స మద్భావం యాతి నాస్త్యత్ర సంశయః ||8-5||

ఎవడు అంత్యకాలమున నన్ను స్మరించుచు శరీరమును

వదలుచున్నాడో, వాడు నన్నే చెందుచున్నాడు.

అభ్యాసయోగయుక్తేన చేతసా నాన్యగామినా ।

పరమం పురుషం దివ్యం యాతి పార్థానుచింతయన్ ||8-8||

కవిం పురాణమనుశాసితారమణోరణీయంసమనుస్మరేద్యః।

సర్వస్య ధాతారమచింత్యరూపమాదిత్యవర్ణం తమసః పరస్తాత్

||8-9||

అర్జునా! ఎవడు అభ్యాసయోగముతో, ఏకాగ్రచిత్తమున

దివ్యరూపుడైన మహాపురుమని స్మరించునో, అట్టివాడు ఆ

పరమపురుషునే చెందుచున్నాడు. ఆ మహాపురుషుడే సర్వజ్ఞుడు,

పురాణపురుషుడు, ప్రపంచమునకు శిక్షకుడు, అణువుకన్నా

అణువు, అనూహ్యమైన రూపము కలవాడు, సూర్యకాంతి

తేజోమయుడు, అజ్ఞానాంధకారమున కన్నా ఇతరుడు.

అవ్యక్తోఽక్షర ఇత్యుక్తస్తమాహుః పరమాం గతిమ్ |

యం ప్రాప్య న నివర్తంతే తద్ధామ పరమం మమ ||8-21||

ఇంద్రియ గోచరము కాని పరబ్రహ్మపదము శాశ్వతమైనది.

పునర్జన్మ రహితమైన ఆ ఉత్తమపదమే పరమపదము.

శుక్లకృష్ణే గతీ హ్యేతే జగతః శాశ్వతే మతే |

ఏకయా యాత్యనావృత్తిమన్యయావర్తతే పునః ||8-26||

జగత్తునందు శుక్లకృష్ణములనెడి రెండు మార్గములు

నిత్యములుగా నున్నవి. అందు మొదటి మార్గము వలన జన్మ

రాహిత్యము, రెండవదాని వలన పునర్జన్మము కలుగుచున్నవి.

వేదేషు యజ్ఞేషు తపఃసు చైవ దానేషు యత్పుణ్యఫలం ప్రదిష్టం|

అత్యేతి తత్సర్వమిదం విదిత్వాయోగీ పరం స్థానముపైతి చాద్యమ్ ||8-28||

యోగియైనవాడు వేదాధ్యయనము వలన, యజ్ఞతపో

దానాదుల వలన కలుగు పుణ్యఫలమును ఆశింపక ఉత్తమమైన

బ్రహ్మ పదవిని పొందగలడు.

సర్వభూతాని కౌంతేయ ప్రకృతిం యాంతి మామికామ్ ।

కల్పక్షయే పునస్తాని కల్పాదౌ విసృజామ్యహమ్ ||9-7||

పార్థా! ప్రళయకాలమున సకల ప్రాణులును, నాయందు

లీనమగుచున్నవి, మరల కల్పాదియందు సకల ప్రాణులను

నేనే సృష్టించుచున్నాను.

అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే ।

ఏషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్ ||9-22||

ఏ మానవుడు సర్వకాల సర్వావస్థలయందును నన్నే

ధ్యానించుచుండునో, అట్టివాని యోగక్షేమములు నేనే వహించు

చున్నాను.

పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి ।

తదహం భక్త్యుపహృతమశ్నామి ప్రయతాత్మనః ||9-26||

ఎవడు భక్తితో నాకు పత్రమైనను, పుష్పమైనను, ఫలమైనను,

ఉదకమైనను ఫలాపేక్షరహితముగా సమర్పించుచున్నాడో, అట్టి

వానిని నేను ప్రీతితో స్వీకరించుచున్నాను.

మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు ।

మామేవైష్యసి యుక్త్వైవమాత్మానం మత్పరాయణః ||9-34||

పార్థా నాయందు మనస్సు లగ్నముచేసి యెల్లకాలము

నాయందు భక్తి శ్రద్ధలతో స్థిరచిత్తుడవై పూజించితివేని నన్నే

పొందగలవు.

ఇది ఉపనిషత్తుల సారాంశమైన యోగశాస్త్రమున శ్రీకృష్ణుడు

అర్జునునకు ఉపదేశించిన కర్మసన్యాస, ఆత్మసంయము, విజ్ఞాన,

అక్షరపరబ్రహ్మ, రాజవిద్యా, రాజగుహ్యయోగములు సమాప్తము.

****

పద్మశ్రీ ఘంటసాల గారు ఆలపించిన భగవద్గీత 3వ భాగము

విభూతియోగము,విశ్వరూప సందర్శనయోగము,

భక్తియోగము, క్షేత్ర, క్షేత్రజ్ఞ విభాగయోగములు

సమర్పణ 'గానశేఖర', 'గానసుధాకర' మాస్టర్ టి. శరత్ చంద్ర

వ్యవస్థాపకులు

ఘంటసాల స్మారక పీఠం, శ్రీకాకుళం.

98490 83934, 92465 8393428

మహర్షయః సప్త పూర్వే చత్వారో మనవస్తథా ।

మద్భావా మానసా జాతా యేషాం లోక ఇమాః ప్రజాః ||10-6||

కశ్యపాది మహర్షి సప్తకము, సనకసనందనాదులు, స్వయం

భూవాది మనువులు నావలననే జన్మించిరి. పిమ్మట వారివలన

ఎల్లలోకమందలి సమస్తభూతములు జన్మించెను.

మచ్చిత్తా మద్గతప్రాణా బోధయంతః పరస్పరమ్ ।

కథయంతశ్చ మాం నిత్యం తుష్యంతి చ రమంతి చ ||10-9||

పండితులు నాయందు చిత్తముగలవారై నాయందే తమ

ప్రాణములుంచి నా మహిమానుభావ మెరింగి ఒకరికొకరు

ఉపదేశములు గావించుకొనుచు బ్రహ్మానందము ననుభవించు

చున్నారు.

అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయస్థితః ।

అహమాదిశ్చ మధ్యం చ భూతానామంత ఏవ చ ||10-20||

సమస్తభూతముల మనస్సులందున్న పరమాత్మ స్వరూపు

డను నేనే. వాని ఉత్పత్తి పెంపు నాశములకు నేనే కారకుడను.

వేదానాం సామవేదోఽస్మి దేవానామస్మి వాసవః ।

ఇంద్రియాణాం మనశ్చాస్మి భూతానామస్మి చేతనా ||10-22||

వేదములలో సామవేదము, దేవతలలో దేవేంద్రుడు,

ఇంద్రియములలో మనస్సు, ప్రాణులందలి బుది నేనే.

ప్రహ్లాదశ్చాస్మి దైత్యానాం కాలః కలయతామహమ్ ।

మృగాణాం చ మృగేంద్రోఽహం వైనతేయశ్చ పక్షిణామ్ ||10-30||

రాక్షసులలో ప్రహ్లాదుడు, గణికులలో కాలము, మృగములలో

సింహము, పక్షులలో గరుత్మంతుడు నేనే.

యద్యద్విభూతిమత్సత్త్వం శ్రీమదూర్జితమేవ వా ।

తత్తదేవావగచ్ఛ త్వం మమ తేజోంఽశసంభవమ్ ॥10-41॥

లోకమునందు ఐశ్వర్యయుక్తమై, పరాక్రమయుక్తమై కాంతి

యుక్తమైన సమస్త వస్తువులు నా తేజోభాగము వలననే

సంభవములు.

శ్రీభగవానువాచ ।

పశ్య మే పార్థ రూపాణి శతశోఽథ సహస్రశః ।

నానావిధాని దివ్యాని నానావర్ణాకృతీని చ ॥11-5॥

పార్థా! దివ్యములై, నానావిధములై, అనేక వర్ణములై, అనేక

విశేషములు గల నా స్వస్వరూపమును కనులార దర్శింపుము.

ప్రభో! కృష్ణా-------అర్జున ఉవాచ ।

పశ్యామి దేవాంస్తవ దేవ దేహే సర్వాంస్తథా భూతవిశేషసంఘాన్।

బ్రహ్మాణమీశం కమలాసనస్థమృషీంశ్చ సర్వానురగాంశ్చ దివ్యాన్ ॥11-15॥

అనేకబాహూదరవక్త్రనేత్రం పశ్యామి త్వాం సర్వతోఽనంతరూపం।

నాంతం న మధ్యం న పునస్తవాదిం పశ్యామి విశ్వేశ్వర విశ్వరూప ||11-16||

దంష్ట్రాకరాలాని చ తే ముఖాని దృష్ట్వైవ కాలానలసంనిభాని|

దిశో న జానే న లభే చ శర్మ ప్రసీద దేవేశ జగన్నివాస ||11-25||

దేవా! ఎల్లదేవతలు, ఎల్లప్రాణులు, బ్రహ్మాదులు,

ఋషీశ్వరులు, వాసుకీ మొదలగుగాగల యెల్ల సర్పములూ

నీయందు నాకు గోచరమగుచున్నవి. ఈశ్వరా! నీ విశ్వరూపము

అనేక బాహువులతో, ఉదరములతో, ముఖములతో ఒప్పియున్నది.

అట్లయ్యుయు నీ ఆకారమున ఆద్యంత మధ్యమములను

గుర్తింపజాలకున్నాను. కోరలచే భయంకరమై, ప్రళయాగ్ని

సమానములైన నీ ముఖములను చూచుటవలన నాకు దిక్కులు

తెలియకున్నవి. కానప్రభో!నాయందు దయయుంచి నాకు

ప్రసన్నుడవు కమ్ము కృష్ణా! ప్రసన్నుడవు కమ్ము.

అర్జునా!

శ్రీభగవానువాచ |

కాలోఽస్మి లోకక్షయకృత్ప్రవృద్ధో లోకాన్సమాహర్తుమిహ ప్రవృత్తః|

ఋతేఽపి త్వాం న భవిష్యంతి సర్వే యేఽవస్థితాః ప్రత్యనీకేషు యోధాః

||11-32||

అర్జునా! ఈ ప్రపంచమునెల్ల నశింపజేయు బలిష్టమైన

కాలస్వరూపుడను నేనే. ఈ యుద్ధమునకు సిద్ధపడినవారిని

నీవు చంపకున్ననూ బ్రతుకగల వారిందెవ్వరునూ లేదు.

ద్రోణం చ భీష్మం చ జయద్రథం చ కర్ణం తథాన్యానపి యోధవీరాన్|

మయా హతాంస్త్వం జహి మా వ్యథిష్ఠా యుధ్యస్వ జేతాసి రణే సపత్నాన్

||11-34||

ఇప్పటికే ద్రోణ, భీష్మ, జయద్రథ కర్ణాది యోధ వీరులు

నాచే సంహరింపబడిరి. ఇక మిగిలిన శత్రువీరులను నీవు

సంహరింపుము.

కిరీటినం గదినం చక్రహస్తమిచ్ఛామి త్వాం ద్రష్టుమహం తథైవ|

తేనైవ రూపేణ చతుర్భుజేన సహస్రబాహో భవ విశ్వమూర్తే ||11-46||

అనేక భుజములు గల నీ విశ్వరూపమును ఉపసంహరించి,

కిరీటము, గద, చక్రము ధరించిన నీ సహజ సుందరమైన

స్వరూపమును దర్శింప గోరుచున్నాను కృష్ణా...

శ్రీభగవానువాచ ।

సుదుర్దర్శమిదం రూపం దృష్టవానసి యన్మమ ।

దేవా అప్యస్య రూపస్య నిత్యం దర్శనకాంక్షిణః ||11-52||

అర్జునా! నీవు దర్శించిన ఈ నా స్వరూపమును ఎవ్వరునూ

చూడజాలరు. ఈ విశ్వరూపమును దర్శింప దేవతలందరునూ

సదా కోరుచుందురు.

మయ్యావేశ్య మనో యే మాం నిత్యయుక్తా ఉపాసతే ।

శ్రద్ధయా పరయోపేతాస్తే మే యుక్తతమా మతాః ||12-2||

ఎవరు నాయందే మనస్సు లగ్నము చేసి, శ్రద్ధాభక్తులతో

నన్ను ధ్యానించుచున్నారో అట్టివారు అత్యంతము నాకు

ప్రీతిపాత్రులు. వారే ఉత్తమ పురుషులు.

శ్రేయో హి జ్ఞానమభ్యాసాజ్జ్ఞానాద్ధ్యానం విశిష్యతే ।

ధ్యానాత్కర్మఫలత్యాగస్త్యాగాచ్ఛాంతిరనంతరమ్ ||12-12||

అభ్యాసయోగము కన్న జ్ఞానము, జ్ఞానము కన్న ధ్యానము,

దానికన్న కర్మఫలత్యాగము శ్రేష్టము. అట్టి త్యాగమువల్ల సంపార

బంధనము తొలగి, మోక్షప్రాప్తి సంభవించుచున్నది.

అనపేక్షః శుచిర్దక్ష ఉదాసీనో గతవ్యథః ।

సర్వారంభపరిత్యాగీ యో మద్భక్తః స మే ప్రియః ||12-16||

ఎవడు కోరికలు లేనివాడై, పవిత్రుడై, పక్షపాతరహితుడై,

భయమును వీడి, కర్మఫలత్యాగియై నాకు భక్తుడగునో, అట్టివాడు

నాకు మిక్కిలి ప్రీతిపాత్రుడు.

సమః శత్రౌ చ మిత్రే చ తథా మానాపమానయోః ।

శీతోష్ణసుఖదుఃఖేషు సమః సంగవివర్జితః ||12-18||

తుల్యనిందాస్తుతిర్మౌనీ సంతుష్టో యేన కేనచిత్ ।

అనికేతః స్థిరమతిర్భక్తిమాన్మే ప్రియో నరః ||12-9||

శత్రుమిత్రులయందును, మానావమానములయందును,

శీతోష్ణ సుఖ దుఃఖాదులయందును సమబుద్ధి కలిగి సంగ

రహితుడై, నిత్యసంతుష్టుడై, చలించని మనస్సు గలవాడై,

నాయందు భక్తిప్రపత్తులు చూపు మానవుడు నాకు ప్రీతిపాత్రుడు.

శ్రీభగవానువాచ ।

ఇదం శరీరం కౌంతేయ క్షేత్రమిత్యభిధీయతే ।

ఏతద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతి తద్విదః ||13-1||

అర్జునా! దేహము క్షేత్రమనియు, దేహము నెరిగినవాడు

క్షేత్రజ్ఞుడనియు పెద్దలు చెప్పుదురు.

అధ్యాత్మజ్ఞాననిత్యత్వం తత్త్వజ్ఞానార్థదర్శనమ్ ।

ఏతజ్జ్ఞానమితి ప్రోక్తమజ్ఞానం యదతోఽన్యథా ||13-11||

ఆత్మజ్ఞానమునందు మనస్సు లగ్నము చేయుట, మోక్షప్రాప్తి

యందు దృష్టి కలిగియుండుట, జ్ఞానమార్గములనియు, వానికి

ఇతరములైనవి అజ్ఞానము లనియు చెప్పబడును.

కార్యకారణకర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే ।

పురుషః సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతురుచ్యతే ||13-20||

ప్రకృతిని 'మాయ'యని యందురు. అది శరీర సుఖదుః

ఖాదులను తెలియజేయును. క్షేత్రజ్ఞుడు, ఆ సుఖదుఃఖములను

అనుభవించుచుండును.

సమం పశ్యన్హి సర్వత్ర సమవస్థితమీశ్వరమ్ ।

న హినస్త్యాత్మనాత్మానం తతో యాతి పరాం గతిమ్ ॥13-28॥

శరీరము నశించిననూ తాను నశింపక, యెవడు సమస్త

భూతములందున్న పరమేశ్వరుని చూచునో, వాడే యెరిగినవాడు.

అనాదిత్వాన్నిర్గుణత్వాత్పరమాత్మాయమవ్యయః ।

శరీరస్థోఽపి కౌంతేయ న కరోతి న లిప్యతే ॥13-31॥

అర్జునా! గుణనాశనరహితుడైనవాడు పరమాత్మ. అట్టి

పరమాత్మ దేహాంతర్గతుడయ్యును, కర్మలనాచరించువాడు కాడు.

యథా ప్రకాశయత్యేకః కృత్స్నం లోకమిమం రవిః ।

క్షేత్రం క్షేత్రీ తథా కృత్స్నం ప్రకాశయతి భారత ॥13-33॥

పార్థా! సూర్యుడొక్కడే యెల్ల జగత్తులను ఏ విధముగా

ప్రకాశింప జేయుచున్నాడో, ఆ విధముగనే క్షేత్రజ్ఞుడు యెల్ల

దేహములను ప్రకాశింపజేయుచున్నాడు.

ఇది ఉపనిషత్తుల సారాంశమైన గీతాశాస్త్రమందు, శ్రీకృష్ణుడు

అర్జునున కుపదేశించిన విభూతియోగము, విశ్వరూపసందర్శన

యోగము, భక్తియోగము, క్షేత్ర, క్షేత్రజ్ఞ విభాగయోగములు

సమాప్తము.

****

పద్మశ్రీ ఘంటసాల గారు ఆలపించిన భగవద్గీత 4వ భాగము

గుణత్రయ విభాగ, పురుషోత్తమ ప్రాప్తి,

దేవాసుర సంపద్విభాగ,శ్రద్ధాత్రయవిభాగ, మోక్షసన్యాస

యోగములు సమర్పణ

'ధ్యాన ఘంటసాల', 'గానగంధర్వ'మాస్టర్ టి. శరత్ చంద్ర

ధ్యాన ప్రచారకులు

ధ్యాన సంగీత ప్రచార సంస్థ, హైదరాబాద్

98490 83934, 92465 83934

శ్రీభగవానువాచ |

పరం భూయః ప్రవక్ష్యామి జ్ఞానానాం జ్ఞానముత్తమమ్ |

యజ్జ్ఞాత్వా మునయః సర్వే పరాం సిద్ధిమితో గతాః ||14-1||

జ్ఞానార్జనమున మహనీయులైన ఋషీశ్వరులు మోక్షమును

పొందిరి. అట్టి మహత్తరమైన జ్ఞానమును నీకు ఉపదేశించుచున్నాను.

సర్వయోనిషు కౌంతేయ మూర్తయః సంభవంతి యాః ।

తాసాం బ్రహ్మ మహద్యోనిరహం బీజప్రదః పితా ||14-4||

అర్జునా! ప్రపంచమున జన్మించు ఎల్ల చరాచర సమూహములకు ప్రకృతి

తల్లి వంటిది, నేను తండ్రి వంటివాడను.

తత్ర సత్త్వం నిర్మలత్వాత్ప్రకాశకమనామయమ్ ।

సుఖసంగేన బధ్నాతి జ్ఞానసంగేన చానఘ ||14-6||

అర్జునా! త్రిగుణములలో సత్వగుణము నిర్మలమగుటంజేసి,

సుఖ జ్ఞానాభిలాషలచేత, ఆత్మను దేహమునందు బంధించుచున్నది.

రజో రాగాత్మకం విద్ధి తృష్ణాసంగసముద్భవమ్ ।

తన్నిబధ్నాతి కౌంతేయ కర్మసంగేన దేహినమ్ ||14-7||

ఓ కౌంతేయా! రజోగుణము కోరికలయందు అభిమానము

అనురాగము పుట్టించి, ఆత్మను బంధించుచున్నది.

తమస్త్వజ్ఞానజం విద్ధి మోహనం సర్వదేహినామ్ ।

ప్రమాదాలస్యనిద్రాభిస్తన్నిబధ్నాతి భారత ||14-8||

అర్జునా! అజ్ఞానము వలన బుట్టునది తమోగుణము, అది

సర్వప్రాణులను మోహింపజేయునది. ఆ గుణము, మనుజుని

ఆలస్యముతోను, అజాగ్రత్తతోను, నిద్రతోను బద్ధునిజేయును.

మానాపమానయోస్తుల్యస్తుల్యో మిత్రారిపక్షయోః ।

సర్వారంభపరిత్యాగీ గుణాతీతః స ఉచ్యతే ||14-25||

మానావమానములయందు, శత్రుమిత్రులయందు సమమైన

మనస్సు గలవానిని త్రిగుణాతీతుడందురు.

శ్రీభగవానువాచ ।

ఊర్ధ్వమూలమధఃశాఖమశ్వత్థం ప్రాహురవ్యయమ్ ।

ఛందాంసి యస్య పర్ణాని యస్తం వేద స వేదవిత్ ||15-1||

బ్రహ్మమే మూలముగా నికృష్టమైన అహంకారము కొమ్మలుగా

గల అశ్వత్థవృక్షము అనాది అయినది. అట్టి సంసారవృక్షమునకు

వేదములు ఆకులు వంటివి. అట్టిదాని వెరింగినవాడే వేదార్థసార

మెరింగినవాడు.

న తద్భాసయతే సూర్యో న శశాంకో న పావకః ।

యద్గత్వా న నివర్తంతే తద్ధామ పరమం మమ ||15-6||

పునరావృత్తి రహితమైన మోక్షపథము, సూర్యచంద్రాగ్నుల

ప్రకాశమున కతీతమై, నా ఉత్తమ పథమై యున్నది.

అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః ।

ప్రాణాపానసమాయుక్తః పచామ్యన్నం చతుర్విధమ్ ||15-14||

దేహులందు జఠరాగ్ని స్వరూపుడనై, వారు భుజించు భక్ష్య,

భోజ్య, చోష్య, లేహ్య పదార్థముల జీర్ణము చేయుచున్నాను.

తేజః క్షమా ధృతిః శౌచమద్రోహో నాతిమానితా ।

భవంతి సంపదం దైవీమభిజాతస్య భారత ||16-3||

దంభో దర్పోఽభిమానశ్చ క్రోధః పారుష్యమేవ చ ।

అజ్ఞానం చాభిజాతస్య పార్థ సంపదమాసురీమ్ ||16-4||

పార్థా! సాహసము, ఓర్పు, ధైర్యము, శుద్ధి, ఇతరుల వంచింప

కుండుట, కావరము లేకయుండుట మొదలగు గుణములు

దైవాంశ సంభూతులకుండును. అట్లే దంభము, గర్వము,

అభిమానము, క్రోధము, కఠినపు మాటలాడుట, అవివేకము,

మొదలగు గుణములు రాక్షసాంశమున బుట్టిన వారికుండును.

త్రివిధం నరకస్యేదం ద్వారం నాశనమాత్మనః ।

కామః క్రోధస్తథా లోభస్తస్మాదేతత్త్రయం త్యజేత్ ||16-21||

కామ, క్రోధ, లోభములు ఆత్మనునాశనము చేయును. అవి నరకప్రాప్తికి

హేతువులు కావున, వానిని వదలివేయవలెను.

యః శాస్త్రవిధిముత్సృజ్య వర్తతే కామకారతః ।

న స సిద్ధిమవాప్నోతి న సుఖం న పరాం గతిమ్ ||16-23||

శాస్త్రవిషయముల ననుసరింపక యిచ్ఛామార్గమున

ప్రవర్తించువాడు సుఖసిద్ధులను పొందజాలడు. పరమపదము

నందజాలడు.

త్రివిధా భవతి శ్రద్ధా దేహినాం సా స్వభావజా ।

సాత్త్వికీ రాజసీ చైవ తామసీ చేతి తాం శృణు ||17-2||

జీవులకు గల శ్రద్ధ, పూర్వజన్మవాసనాబలము వలన

లభ్యము. అది రాజసము, సాత్త్వికము, తామసములని మూడు

విధములుగా నున్నవి.

యజంతే సాత్త్వికా దేవాన్యక్షరక్షాంసి రాజసాః ।

ప్రేతాన్భూతగణాంశ్చాన్యే యజంతే తామసా జనాః ||17-4||

సత్యగుణులు దేవతలను, రజోగుణులు యక్షరాక్షసులను,

తమోగుణులు భూతప్రేతగణంబులను శ్రద్ధాభక్తులతో పూజించు

చుందురు.

అనుద్వేగకరం వాక్యం సత్యం ప్రియహితం చ యత్ ।

స్వాధ్యాయాభ్యసనం చైవ వాఙ్మయం తప ఉచ్యతే ||17-15||

ఇతరుల మనస్సుల నొప్పింపనిదియు, ప్రియము

హితములతో కూడిన సత్యభాషణము, వేదాధ్యయన మొనర్చుట,

వాచకతపస్సని చెప్పబడును.

శ్రీభగవానువాచ ।

కామ్యానాం కర్మణాం న్యాసం సంన్యాసం కవయో విదుః ।

సర్వకర్మఫలత్యాగం ప్రాహుస్త్యాగం విచక్షణాః ||18-2||

జ్యోతిష్టోమాది కర్మల నాచరింపకుండుట సన్యాసమనియు,

కర్మఫలము, ఈశ్వరార్పణ మొనర్చుట త్యాగమనియు పెద్దలుచెప్పుదురు.

అనిష్టమిష్టం మిశ్రం చ త్రివిధం కర్మణః ఫలమ్ ।

భవత్యత్యాగినాం ప్రేత్య న తు సంన్యాసినాం క్వచిత్ ||18-12||

కర్మఫలములు - ప్రియములు, అప్రియములు, ప్రియాతి

ప్రియములని మూడు విధములు. కర్మఫలము కోరినవారు

జన్మాంతరములందు ఆ ఫలములను పొందుచున్నారు. కోరని

వారు ఫలములను జన్మాంతరమున పొందజాలకున్నారు.

ప్రవృత్తిం చ నివృత్తిం చ కార్యాకార్యే భయాభయే ।

బంధం మోక్షం చ యా వేత్తి బుద్ధిః సా పార్థ సాత్త్వికీ ||18-30 ||

అర్జునా కర్మమోక్షమార్గముల, కర్తవ్య భయాభయముల,

బంధమోక్షముల, ఏ జ్ఞానమెరుగుచున్నదో అదిసత్త్వగుణ

సముద్భవమని ఎరుగుము.

ఈశ్వరః సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి ।

భ్రామయన్సర్వభూతాని యంత్రారూఢాని మాయయా ||18-61||

ఈశ్వరుడు యెల్ల భూతములకు నియామకుడై, ప్రాణుల

హృదయ ముందున్నవాడై, జంత్రగాడు బొమ్మలనాడించు రీతిగా

ప్రాణుల భ్రమింపజేయుచున్నాడు.

సర్వధర్మాన్పరిత్యజ్య మామేకం శరణం వ్రజ ।

అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః ||18-66||

సమస్త కర్మల నాకర్పించి, నన్నే శరణుబొందిన ఎల్ల

పాపముల నుండి నిన్ను విముక్తుని గావింతును. నీవుచింతించకుము.

య ఇమం పరమం గుహ్యం మద్భక్తేష్వభిధాస్యతి ।

భక్తిం మయి పరాం కృత్వా మామేవైష్యత్యసంశయః ||18-68||

ఎవడు పరమోత్కృష్టమైనదియు, పరమరహస్యమైన ఈ

గీతాశాస్త్రమును నా భక్తులకుపదేశము చేయుచున్నాడో వాడు

మోక్షమున కర్హుడు.

కచ్చిదేతచ్ఛ్రుతం పార్థ త్వయైకాగ్రేణ చేతసా ।

కచ్చిదజ్ఞానసంమోహః ప్రనష్టస్తే ధనంజయ ||18-72||

ధనంజయా! పరమగోప్యమైన ఈ గీతాశాస్త్రమును చక్కగా

వింటివా? నీ అజ్ఞాన జనితమైన అవివేకము నశించినదా?

కృష్ణా!

అర్జున ఉవాచ ।

నష్టో మోహః స్మృతిర్లబ్ధా త్వత్ప్రసాదాన్మయాచ్యుత ।

స్థితోఽస్మి గతసందేహః కరిష్యే వచనం తవ ॥18-73॥

అచ్యుతా! నా అవివేకము నీ దయవలన తొలగెను. నాకు

సుజ్ఞానము లభించినది. నాకు సందేహములన్నియూ తొలగినవి.

నీ ఆజ్ఞను శిరసావహించెదను.

యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః ।

తత్ర శ్రీర్విజయో భూతిర్ధ్రువా నీతిర్మతిర్మమ ॥18-78॥

యోగీశ్వరుడగు శ్రీకృష్ణుడు, ధనుర్ధారియగు అర్జునుడు,

ఎచట నుందురో, అచ్చట సంపద, విజయము, ఐశ్వర్యము,

స్థిరమగు నీతి యుండును.

గీతాశాస్త్రమిదంపుణ్యం, యఃపఠేత్ ప్రయతః పుమాన్

విష్ణోపదమవాప్నోతి, భయశోకాదివర్జితః

గీతాశాస్త్రమును ఎవరు పఠింతురో వారు భయశోకాది వర్జితులై

విష్ణు సాయుజ్యమును పొందుదురు.

ఇది ఉపనిషత్తుల సారాంశమైన గీతాశాస్త్రమునందు

శ్రీకృష్ణుడు అర్జునున కుపదేశించిన, గుణత్రయ విభాగ,

పురుషోత్తమ ప్రాప్తి, దేవాసుర సంపద్విభాగ, శ్రద్ధాత్రయవిభాగ

మోక్షసన్యాసయోగములు సర్వమూ సమాప్తము.

ఓం... సర్వేజనాసుఖినోభవంతు. సమస్త సన్మంగళాని భవంతు

అసతోమాసద్గమయా తమసోమాజ్యోతిర్గమయా

మృత్యోర్మా అమృతంగమయా ఓం... శాంతి శాంతి శాంతిః

చంకనెత్తుకపించి చదువు చెప్పించిన దాత భీష్ముడు నాకు తాతగాదె!

ప్రీతిమై దాచక విలువిద్యనంత నా కొప్ప నేర్పిన ద్రోణుడొజ్జగాదె!

పాండవేతరులై పగతురైనను గాని కౌరవుల్ నా బంధుగులరు కాదె!


ఎదరి పక్షంబులో కదలాడు శల్యుండు మాద్రేయులకు మాకు మామగాదె!

ద్రోణ సుతుడును, కృపుడును తోటివారె ఎల్లవారలు నావారె యెద దలంచ

కానివారలు లేరయ్య కదనమందు వారి దునుమంగ తరమౌనె వనజనాభ

సమర్పణ : శ్రీ ధ్యానమైన శ్రీరాములు గారు

ట్రస్టీ, పిరమిడ్ స్పిరిచ్యువల్ ట్రస్ట్, హైద్రాబాద్


శివాయ విష్ణురూపాయ శివరూపాయ విష్ణవే ।
శివస్య హృదయో విష్ణుః విష్ణోశ్చ హృదయం శివః ॥
పద్మశ్రీ ఘంటసాల స్మారకపీఠం, శ్రీకాకుళం
సమర్పణ
ఘంటసాల సంగీత కళాశాల
హైదరాబాద్.
పద్మశ్రీ ఘంటసాల గారు ఆలపించిన
భగవద్గీత

ఓం నమో శ్రీ వేంకటేశాయ





శ్రీ మేగా మురళి

ధ్యాన
సంగీత, సాహిత్య
ప్రోత్సాహకులు



శ్రీ ధ్యానమైన శ్రీరాములు

M/s. DHYANA CHAITANYA ESTATES
326, PVT Market, Kothapet, Hyderabad.

పద్మశ్రీ ఘంటసాల గారు ఆలపించిన


భగవద్గీత

1వ భాగము

విషాద, సాంఖ్య, కర్మ, జ్ఞాన యోగములు

సమర్పణ
"ఘంటసాల స్వరపరిశోధకులు"
మాస్టర్ టి. శరత్‌చంద్ర
వ్యవస్థాపక అధ్యక్షులు

ఘంటసాల సంగీత కళాశాల
హైదరాబాద్.
ఫోన్ : 98490 83934
92465 83934



భగవద్గీత

సంగీతం : ఘంటసాల గానం : ఘంటసాల

1 పార్థాయప్రతిబోధితాం భగవతానారాయణేనస్వయం
వ్యాసేనగ్రథితాంపురాణమునినా మధ్యేమహాభారతమ్
అద్వైతామృతవర్షిణీమ్ భగవతీం అష్టాదశాధ్యాయినీం
అంబా త్వామనుసందధామి భగవద్గీతే భవద్వేషిణీమ్

భగవద్గీత మహాభారతము యొక్క సమగ్ర సారాంశము. భక్తుడైన అర్జునునకు ఒనర్చిన ఉపదేశమే గీతా సారాంశము. భారతయుద్ధము జరుగరాదని సర్వవిధముల భగవానుడు ప్రయత్నించెను. కానీ, ఆ మహానుభావుని ప్రయత్నములు వ్యర్థములాయెను. అటుపిమ్మట శ్రీకృష్ణుడు పార్థునకు సారథియై నిలిచెను...... ... Bit ...

యుద్ధరంగమున అర్జునుని కోరిక మేరకు రథమును నిలిపెను. అర్జునుడు ఉభయసైన్యములలో గల తండ్రులను, గురువులను, మేనమామలను, సోదరులను, మనుమలను, మిత్రులను చూచి, హృదయము ద్రవించి.

2 నకాంక్షేవిజయంకృష్ణ ! నచరాజ్యంసుఖానిచ
కింనోరాజ్యేనగోవింద ! కింభోగైర్జీవితేనవా ॥

స్వజనమును చంపుటకు ఇష్టపడక నాకు విజయము వలదు, రాజ్య సుఖము వలదు అని ధనుర్బాణములను క్రింద వైచి దుఃఖితుడైన అర్జునుని చూచి శ్రీకృష్ణ పరమాత్మ...

3 అశోచ్యానన్వశోచస్త్వం, ప్రజ్ఞావాదాంశ్చభాషసే
గతాసూనగతాసూంశ్చ, నానుశోచన్తిపణ్డితాః ॥

దుఃఖింప తగని వారిని గూర్చి దుఃఖించుట అనుచితము. ఆత్మానాత్మ వివేకులు అనిత్యములైన శరీరములను గూర్చిగాని, నిత్యములు, శాశ్వతములు అయిన ఆత్మలను గూర్చిగాని దుఃఖింపరు.

4 దేహినోస్మిన్యథాదేహే, కౌమారంయౌవనంజరా
తథాదేహాన్తరప్రాప్తిః, ధీరస్తత్రనముహ్యతి ॥

జీవునకు దేహమునందు బాల్యము, యౌవనము, ముసలితనము యెట్లో మరొక దేహమును పొందుట కూడా అట్లే కనుక ఈ విషయమున ధీరులు మోహము నొందరు.

5 వాసాంసిజీర్ణానియథావిహాయ, నవానిగృహ్ణాతినరోపరాణి
తథాశరీరాణివిహాయజీర్ణా, అన్యానిసంయాతినవానిదేహీ ॥

మనుష్యుడు ఎట్లు చినిగిన వస్త్రములను వదలి నూతన వస్త్రమును ధరించునో, అట్లే ఆత్మ జీర్ణమైన శరీరమును వదలి క్రొత్త శరీరమును ధరించుచున్నది.

6 నైనంఛిన్దన్తిశస్త్రాణి, నైనందహతిపావకః
నచైనంక్లేదయన్త్యాపో, నశోషయతిమారుతః ॥

ఆత్మ నాశనము లేనిది ఆత్మను శస్త్రములు ఛేదింపజాలవు, అగ్ని దహింపజాలదు, నీరు తడుపజాలదు, వాయువు ఆర్పివేయను సమర్థము కాదు. ఆత్మనాశనము లేనిది.

7 జాతస్యహిధ్రువోమృత్యుః, ధ్రువంజన్మమృతస్యచ
తస్మాదపరిహార్యేర్థే, నత్వంశోచితుమర్హసి ॥

పుట్టినవానికి మరణము తప్పదు. మరణించినవానికి జన్మము తప్పదు. అనివార్యమగు ఈ విషయమును గూర్చి శోకింపతగదు.

8 హతోవాప్రాప్యసిస్వర్గం, జిత్వావాభోక్ష్యసేమహీమ్
తస్మాదుత్తిష్ఠకౌంతేయ, యుద్ధాయకృతనిశ్చయః ॥

యుద్ధమున మరణించినచో వీరస్వర్గమును పొందెదవు. జయించినచో రాజ్యమును భోగింతువు. కావున అర్జునా! యుద్ధమును చేయ కృతనిశ్చయుడవై లెమ్ము.

9 కర్మణ్యేవాధికారస్తే, మాఫలేషుకదాచన
మాకర్మఫలహేతుర్భూః, మాతేసఙ్గోస్త్వకర్మణి ॥

కర్మలను ఆచరించుట యందే నీకు అధికారము కలదు కాని, వాని ఫలితముపైన లేదు. నీవు కర్మఫలమునకు కారణము కారాదు. అట్లని కర్మలను చేయుట మానరాదు.

10 దుఃఖేష్వనుద్విగ్నమనాః, సుఖేషువిగతస్పృహః
వీతరాగభయక్రోధః, స్థితధీర్మునిరుచ్యతే ॥

దుఃఖములు కలిగినప్పుడు దిగులు చెందనివాడును, సుఖములు కలిగినప్పుడు స్పృహ కోల్పోనివాడును, రాగము, భయము, క్రోధము పోయిన వాడును, స్థితప్రజ్ఞుడని చెప్పబడును.

11 ధ్యాయతోవిషయాన్పుంసః, సఙ్గస్తేషూపజాయతే
సఙ్గాత్సంజాయతేకామః, కామాత్క్రోధోభిజాయతే
క్రోధాద్భవతిసమ్మోహః, సమ్మోహాత్స్మృతివిభ్రమః
స్మృతిభ్రంశాద్బుద్ధినాశో, బుద్ధినాశాత్ప్రణశ్యతి ॥

విషయవాంఛలను గూర్చి సదా మననము చేయువానికి, వాని యందును రాగమధికమై, అది కామముగా మారి చివరకు క్రోధమగును. క్రోధము వలన అవివేకము కలుగును. దీనివలన జ్ఞాపకశక్తి నశించి దాని ఫలితముగా మనుజుడు బుద్ధిని కోల్పోయి చివరకు అధోగతి చెందును.

12 ఏషాబ్రాహ్మీస్థితిఃపార్థ, నైనాంప్రాప్యవిముహ్యతి
స్థిత్వాస్యామన్తకాలేపి, బ్రహ్మనిర్వాణమృచ్ఛతి ॥

ఆత్మజ్ఞానపూర్వక కర్మానుష్ఠానము, బ్రహ్మప్రాప్తిసాధనము కలిగిన జీవుడు సంసారమున బడక, ముక్తైక స్వరూపమైన ఆత్మప్రాప్తిని చెందగలడు.



13 లోకేస్మిన్ద్వివిధానిష్ఠా, పురాప్రోక్తామయానఘ
జ్ఞానయోగేనసాంఖ్యానాం, కర్మయోగేనయోగినాం ॥

అర్జునా! ఈ లోకములో ఆత్మానాత్మ వివేకముగల, సన్యాసులకు జ్ఞాన యోగము చేతను, చిత్తశుద్ధిగల యోగీశ్వరులకు కర్మయోగము చేతను, ముక్తి కలుగుచున్నదని సృష్టి ఆదియందు నాచే చెప్పబడియున్నది.

14 అన్నాద్భవన్తిభూతాని, పర్జన్యాదన్నసంభవః
యజ్ఞాద్భవతిపర్జన్యో, యజ్ఞఃకర్మసముద్భవః ॥

అన్నము వలన జంతుజాలము పుట్టును. వర్షము వలన అన్నము సమకూరును. యజ్ఞము వలన వర్షము కలుగును. ఆ యజ్ఞము కర్మ వలననే సంభవమగును.

15 ఏవంప్రవర్తితంచక్రం, నానువర్తయతీహయః
అఘాయురింద్రియారామో, మోఘంపార్థసజీవతీ ॥

పార్థా! నాచే నడుపబడు ఈ లోకము అను చక్రమును బట్టి, యెవడు అనుసరింపడో, వాడు ఇంద్రియలోలుడై పాపజీవనుడగుచున్నాడు. అట్టివాడు వ్యర్థుడు, జ్ఞాని కానివాడు సదా కర్మల నాచరించుచునే ఉండవలెను.

16 యద్యదాచరతిశ్రేష్ఠః, తత్తదేవేతరోజనః
సయత్ప్రమాణంకురుతే, లోకస్తదనువర్తతే ॥

ఉత్తములైన వారు దేని నాచరింతురో, దానినే ఇతరులును ఆచరింతురు. ఉత్తములు దేనిని ప్రమాణముగా అంగీకరింతురో లోకమంతయు దానినే అనుసరించును.

17 మయిసర్వాణికర్మాణి, సన్న్యస్యాధ్యాత్మచేతసా
నిరాశీర్నిర్మమోభూత్వా, యుధ్యస్వవిగతజ్వరః ॥

అర్జునా! నీ వెనర్పు సమస్త కర్మలను నాయందు సమర్పించి జ్ఞానముచే నిష్కాముడవై, అహంకారము లేనివాడవై సంతాపమును వదలి యుద్ధము చేయుము.

18 శ్రేయాన్స్వధర్మోవిగుణః, పరధర్మాత్స్వనుష్ఠితాత్
స్వధర్మేనిధనంశ్రేయః, పరధర్మోభయావహః ॥

చక్కగా అనుష్ఠింపబడిన పరధర్మము కన్న, గుణము లేనిదైనను స్వధర్మమే మేలు. అట్టి ధర్మాచరణమున మరణము సంభవించినను మేలే. పరధర్మము భయంకరమైనది. ఆచరణకు అనుచితమైనది.

19 ధూమేనవ్రియతేవహ్నిః, యథాదర్శోమలేనచా
యథోల్బేనావృతోగర్భః, తథాతేనేదమావృతమ్ ॥

పొగచేత అగ్ని, మురికిచేత అద్దము, మావిచేత శిశువు యెట్లు కప్పబడునో, అట్లు కామముచేత జ్ఞానము కప్పబడి యున్నది.

20 యదాయదాహిధర్మస్య, గ్లానిర్భవతిభారత
అభ్యుత్థానమధర్మస్య, తదాత్మానంసృజామ్యహమ్
పరిత్రాణాయసాధూనాం, వినాశాయచదుష్కృతాం
ధర్మసంస్థాపనార్థాయా, సంభవామియుగేయుగే ॥

ఏ కాలమున ధర్మమునకు హాని కలుగునో, అధర్మము వృద్ధినొందునో, ఆయా సమయములయందు శిష్టరక్షణ, దుష్టశిక్షణ, ధర్మ సంరక్షణముల కొఱకు ప్రతీయుగమునా అవతారము దాల్చుచున్నాను.



21 వీతరాగభయక్రోధా, మన్మయామాముపాశ్రితాః
బహవోజ్ఞానతపసాపూతా, మద్భావమాగతాః ॥

అనురాగము, భయము, క్రోధము వదలి నాయందు మనస్సు లగ్నము చేసి, ఆశ్రయించిన సత్పురుషులు జ్ఞానయోగము చేత పరిశుద్ధులై నా సాన్నిధ్యమును పొందిరి.

22 యేయథామాంప్రపద్యన్తే, తాంస్తథైవభజామ్యహం
మనువర్త్మానువర్తన్తే, మనుష్యాఃపార్థసర్వశః ॥

ఎవరెవరు యేయే విధముగా నన్ను తెలియగోరుచున్నారో వారిని ఆయా విధములుగా నేను అనుగ్రహించుచున్నాను కాని, ఏ ఒక్కనియందును అనురాగముగాని, ద్వేషముగాని లేదు.

23 యస్యసర్వేసమారంభాః, కామసంకల్పవర్జితాః
జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం, తమాహుఃపణ్డితంబుధాః ॥

ఎవని కర్మాచరణములు కామ సంకల్పములు కావో యెవని కర్మలు జ్ఞానమను నిప్పుచే కాల్చబడినవో, అట్టివానిని పండితులని విద్వాంసులు పల్కుదురు.

24 బ్రహ్మార్పణంబ్రహ్మహవిః, బ్రహ్మాగ్నౌబ్రహ్మణాహుతమ్
బ్రహ్మైవతేనగన్తవ్యం, బ్రహ్మకర్మసమాధినా ॥

యజ్ఞపాత్రము బ్రహ్మము, హోమద్రవ్యము బ్రహ్మము, అగ్ని బ్రహ్మము, హోమము చేయువాడు బ్రహ్మము, బ్రహ్మకర్మ సమాధి చేత పొందదగు ఫలము కూడా బ్రహ్మమనియే తలంచవలయును.

25 శ్రద్ధావాన్‌లభతేజ్ఞానం, తత్పరస్సంయతేన్ద్రియః
జ్ఞానంలబ్ధ్వాపరాంశాన్తిం, అచిరేణాధిగచ్ఛతి ॥

శ్రద్ధ, ఇంద్రియనిగ్రహము గలవాడు జ్ఞానమును పొందుటకు సమర్థుడగును. అట్టి జ్ఞాని ఉత్కృష్టమైన మోక్షమును పొందును.

ఇది భగవద్గీతయందు బ్రహ్మవిద్యయను యోగశాస్త్రమున శ్రీకృష్ణుడు అర్జునునకుపదేశించిన విషాద, సాంఖ్య, కర్మ, జ్ఞాన యోగములు సమాప్తము.



పద్మశ్రీ ఘంటసాల గారు ఆలపించిన

భగవద్గీత

2వ భాగము

కర్మసన్యాస, ఆత్మసంయమ, విజ్ఞాన, అక్షరపరబ్రహ్మ, రాజవిద్యా రాజగుహ్య యోగములు

సమర్పణ
'గానకళాప్రపూర్ణ', 'స్వరసమ్రాట్'
మాస్టర్ టి. శరత్‌చంద్ర
మేనేజింగ్ ట్రస్టీ

శరత్‌చంద్ర సాంస్కృతిక, సామాజిక సేవా ట్రస్ట్
ఆంధ్రప్రదేశ్
ఫోన్ : 98490 83934
92465 83934



26 సన్యాసఃకర్మయోగశ్చ, నిశ్శ్రేయసకరావుభౌ
తయోస్తుకర్మసన్యాసాత్, కర్మయోగోవిశిష్యతే ॥

కర్మ సన్యాసములు రెండునూ మోక్షదాయక సాధనములు. అందు కర్మ పరిత్యాగముకన్నా, కర్మానుష్ఠానమే శ్రేష్ఠమైనది.

27 బ్రహ్మణ్యాధాయకర్మాణి, సఙ్గంత్యక్త్వాకరోతియః
లిప్యతేనసపాపేన, పద్మపత్రమివామ్భసా ॥

ఎవడు ఫలాపేక్ష కాంక్షించక బ్రహ్మార్పణముగా కర్మల నాచరించునో, అతడు తామరాకుపై నీటిబిందువులు అంటని రీతిగా పాపమున చిక్కుబడడు.

28 జ్ఞానేనతుతదజ్ఞానం, యేషాంనాశితమాత్మనః
తేషామాదిత్యవత్జ్ఞానం, ప్రకాశయతితత్పరమ్ ॥

ఎవని అజ్ఞానము జ్ఞానము చేత నశింపబడునో అతనికి జ్ఞానము సూర్యునివలె ప్రకాశించి పరమార్థతత్వమును జూపును.



29 విద్యావినయసంపన్నే, బ్రాహ్మణేగవిహస్తిని
శునిచైవశ్వపాకేచా, పణ్డితాఃసమదర్శినః ॥

విద్యా వినయ సంపన్నుడగు బ్రాహ్మణునియందును శునకము శునక మాంసము వండుకొని తినువాని యందును పండితులు సమదృష్టి కలిగి ఉందురు.

30 శక్నోతీహైవయస్సోఢుం, ప్రాక్శరీరవిమోక్షణాత్
కామక్రోధోద్భవంవేగం, సయుక్తస్ససుఖీనరః ॥

దేహత్యాగమునకు ముందు యెవడు కామక్రోధాది అరిషడ్వర్గములు జయించునో, అట్టివాడు యోగి అనబడును.

31 యతేన్ద్రియమనోబుద్ధిః, మునిర్మోక్షపరాయణః
విగతేచ్ఛాభయక్రోధో, యస్సదాముక్తఏవసః ॥

ఎవడు ఇంద్రియములను జయించి, దృష్టిని భ్రూమధ్యమున నిలిపి ప్రాణాపాన వాయువులను స్తంభింపజేసి, మనస్సును, బుద్ధిని, స్వాధీన మొనర్చుకొని, మోక్షాసక్తుడై యుండునో అట్టివాడే ముక్తుడనబడును.

32 భోక్తారంయజ్ఞతపసాం, సర్వలోకమహేశ్వరం
సుహృదంసర్వభూతానాం, జ్ఞాత్వామాంశాన్తిమృచ్ఛతి ॥

సకల యజ్ఞ తపః ఫలములను పొందువానిగను, సకల ప్రపంచ నియామకునిగను, నన్ను గ్రహించిన మహనీయుడు మోక్షమును పొందుచున్నాడు.

33 యంసన్యాసమితిప్రాహుః, యోగంతంవిద్ధిపాణ్డవ
నహ్యసన్న్యస్తసంకల్పో, యోగీభవతికశ్చన ॥

అర్జునా! సన్యాసమని దేనినందురో, దానినే కర్మయోగ మనియు అందురు. అట్టి యొక సంకల్పత్యాగమొనర్పనివాడు యోగికాజాలడు.

34 యుక్తాహారవిహారస్య, యుక్తచేష్టస్యకర్మసు
యుక్తస్వప్నావబోధస్య, యోగోభవతిదుఃఖహా

యుక్తాహార విహారములు, కర్మాచరణము గలవానికి ఆత్మ సంయమ యోగము లభ్యము.



35 యథాదీపోనివాతస్థో, నేఙ్గతేసోపమాస్మృతా
యోగినోయతచిత్తస్య, యుంజతోయోగమాత్మనః ॥

గాలిలేనిచోట పెట్టిన దీపము నిశ్చలముగా ప్రకాశించు లాగుననే మనోనిగ్రహము కలిగి ఆత్మయోగమభ్యసించిన వాని చిత్తము నిశ్చలముగా నుండును.

36 సర్వభూతస్థమాత్మానం, సర్వభూతానిచాత్మని
ఈక్షతేయోగయుక్తాత్మా, సర్వత్రసమదర్శనః ॥

సకలభూతములయందూ సమదృష్టి కలిగినవాడు, అన్ని భూతములు తనయందును, తనను అన్ని భూతములయందును చూచుచుండును.

37 అసంశయంమహాబాహో, మనోదుర్నిగ్రహంచలమ్
అభ్యాసేనతుకౌన్తేయ, వైరాగ్యేణచగృహ్యతే ॥

అర్జునా! ఎట్టివానికైననూ, మనస్సును నిశ్చలముగా నిల్పుట దుస్సాధ్యమే. అయినను దానిని అభ్యాసవైరాగ్యములచేత నిరోధింపవచ్చును.

38 యోగినామపిసర్వేషాం, మద్గతేనాన్తరాత్మనా
శ్రద్ధావాన్భజతేయోమాం, సమేయుక్తతమోమతః ॥

అర్జునా! పరిపూర్ణమైన విశ్వాసముతో నన్నాశ్రయించి వినయముతో ఎవరు సేవించి, భజింతురో వారు సమస్త యోగులలో ఉత్తములు.

39 మనుష్యాణాంసహస్రేషు, కశ్చిద్యతతిసిద్ధయే
యతతామపిసిద్ధానాం, కశ్చిన్మాంవేత్తితత్త్వతః ॥

వేలకొలది జనులలో ఏ ఒక్కడో జ్ఞానసిద్ధి కొరకు ప్రయత్నించును. అట్లు ప్రయత్నించిన వారిలో ఒకానొకడు మాత్రమే నన్ను యదార్థముగా తెలుసుకొన గలుగుచున్నాడు.

40 భూమిరాపోఽనలోవాయుః, ఖంమనోబుద్ధిరేవచ
అహంకారఇతీయంమే, భిన్నాప్రకృతిరష్టధా ॥

భూమి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము, మనస్సు, బుద్ధి, అహంకారము అని నా మాయాశక్తి యెనిమిది విధములైన భేదములతో ఒప్పియున్నదని గ్రహింపుము.

41 మత్తఃపరతరంనాన్యత్కించిదస్తి ధనంజయ
మయిసర్వమిదంప్రోతం, సూత్రేమణిగణాఇవ ॥

అర్జునా! నా కన్న గొప్పవాడుగాని, గొప్పవస్తువుగాని, మరేదియూ ప్రపంచమున లేదు. సూత్రమున మణులు గ్రుచ్చ బడినట్లు ఈ జగమంతయు నాయందు నిక్షిప్తమై వున్నది.

42 పుణ్యోగన్ధఃపృథివ్యాంచా, తేజశ్చాస్మివిభావసౌ
జీవనంసర్వభూతేషు, తపశ్చాస్మితపస్విషు ॥

భూమియందు సుగంధము, అగ్నియందు తేజము, యెల్ల భూతముల యందు ఆయువు, తపస్వులయందు తపస్సు నేనుగా ఎరుగుము.

43 దైవీహ్యేషాగుణమయీ, మమమాయాదురత్యయా
మామేవయేప్రపద్యన్తే, మాయామేతాంతరన్తితే ॥

పార్థా! త్రిగుణాత్మకము, దైవసంబంధమగు నా మాయ అతిక్రమింపరానిది. కాని నన్ను శరణుజొచ్చిన వారికి ఈ మాయ సులభసాధ్యము.

44 చతుర్విధాభజంతేమాం, జనాస్సుకృతినోర్జున
ఆర్తోజిజ్ఞాసురర్థార్థీ, జ్ఞానీచభరతర్షభా ॥

ఆర్తులు, జిజ్ఞాసువులు, అర్థకాములు, జ్ఞానులు అను నాలుగు విధములయిన పుణ్యాత్ములు నన్నాశ్రయించుచున్నారు.

45 బహూనాంజన్మనామన్తే, జ్ఞానవాన్మాంప్రపద్యతే
వాసుదేవస్సర్వమితి, సమహాత్మాసుదుర్లభః ॥

జ్ఞానసంపన్నుడైన మానవుడు అనేక జన్మములెత్తిన పిమ్మట విజ్ఞానియై నన్ను శరణమునొందుచున్నాడు.

46 అంతకాలేచమామేవా, స్మరన్ముక్త్వాకళేబరమ్
యఃప్రయాతిసమద్భావం, యాతినాస్త్యత్రసంశయః ॥

ఎవడు అంత్యకాలమున నన్ను స్మరించుచు శరీరమును వదలుచున్నాడో, వాడు నన్నే చెందుచున్నాడు.



47 అభ్యాసయోగయుక్తేన, చేతసానాన్యగామినా
పరమం పురుషం దివ్యం, యాతిపార్థానుచిన్తయన్
కవింపురాణమనుశాసితారం, అణోరణీయాం సమనుస్మరేద్యః
సర్వస్యధాతారమచిన్త్యరూపం, ఆదిత్యవర్ణంతమసఃపరస్తాత్ ॥

అర్జునా! ఎవడు అభ్యాసయోగముతో, ఏకాగ్రచిత్తమున దివ్యరూపుడైన మహాపురుషుని స్మరించునో, అట్టివాడు ఆ పరమపురుషునే చెందుచున్నాడు. ఆ మహాపురుషుడే సర్వజ్ఞుడు, పురాణపురుషుడు, ప్రపంచమునకు శిక్షకుడు, అణువుకన్నా అణువు, అనూహ్యమైన రూపము కలవాడు, సూర్యకాంతి తేజోమయుడు, అజ్ఞానాంధకారమున కన్నా ఇతరుడు.

48 అవ్యక్తోక్షరఇత్యుక్తః, స్తమాహుఃపరమాంగతిమ్
యంప్రాప్యననివర్తన్తే, తద్ధామపరమంమమ ॥

ఇంద్రియగోచరము కాని పరబ్రహ్మపదము శాశ్వతమైనది. పునర్జన్మ రహితమైన ఆ ఉత్తమపదమే పరమపదము.

49 శుక్లకృష్ణేగతీహ్యేతే, జగతఃశాశ్వతేమతే
ఏకయాయాత్యనావృత్తిం, అన్యయావర్తతేపునః ॥

జగత్తునందు శుక్లకృష్ణములనెడి రెండు మార్గములు నిత్యములుగా నున్నవి. అందు మొదటి మార్గము వలన జన్మ రాహిత్యము, రెండవదాని వలన పునర్జన్మము కలుగుచున్నవి.

50 వేదేషుయజ్ఞేషుతపస్సుచైవ,
దానేషుయత్పుణ్యఫలంప్రదిష్టమ్
అత్యేతితత్సర్వమిదంవిదిత్వా,
యోగీపరంస్థానముపైతిచాద్యమ్ ॥

యోగియైనవాడు వేదాధ్యయనము వలన, యజ్ఞతపో దానాదుల వలన కలుగు పుణ్యఫలమును ఆశింపక ఉత్తమమైన బ్రహ్మ పదవిని పొందగలడు.



51 సర్వభూతానికౌన్తేయా, ప్రకృతింయాన్తిమామికామ్
కల్పక్షయేపునస్తానీ, కల్పాదౌవిసృజామ్యహమ్ ॥

పార్థా! ప్రళయకాలమున సకల ప్రాణులును, నాయందు లీనమగుచున్నవి, మరల కల్పాదియందు సకల ప్రాణులను నేనే సృష్టించుచున్నాను.

52 అనన్యాశ్చిన్తయన్తోమాం, యేజనాఃపర్యుపాసతే
తేషాంనిత్యాభియుక్తానాం, యోగక్షేమంవహామ్యహమ్ ॥

ఏ మానవుడు సర్వకాల సర్వావస్థలయందును నన్నే ధ్యానించుచుండునో, అట్టివాని యోగక్షేమములు నేనే వహించుచున్నాను.

53 పత్రంపుష్పంఫలంతోయం, యోమేభక్త్యాప్రయచ్ఛతి
తదహంభక్త్యుపహృతం, అశ్నామిప్రియతాత్మనః ॥

ఎవడు భక్తితో నాకు పత్రమైనను, పుష్పమైనను, ఫలమైనను, ఉదకమైనను ఫలాపేక్షరహితముగా సమర్పించుచున్నాడో, అట్టి వానిని నేను ప్రీతితో స్వీకరించుచున్నాను.

54 మన్మనాభవమద్భక్తో, మద్యాజీమాంనమస్కురు
మామేవైష్యసియుక్త్వైవ, ఆత్మానంమత్పరాయణః ॥

పార్థా! నాయందు మనస్సు లగ్నముచేసి యెల్లకాలము యందు భక్తి శ్రద్ధలతో స్థిరచిత్తుడవై పూజించితివేని నన్నే పొందగలవు.

ఇది ఉపనిషత్తుల సారాంశమైన యోగశాస్త్రమున శ్రీకృష్ణుడు అర్జునునకు ఉపదేశించిన కర్మసన్యాస, ఆత్మసంయమ, విజ్ఞాన, అక్షరపరబ్రహ్మ, రాజవిద్యా, రాజగుహ్యయోగములు సమాప్తము.



పద్మశ్రీ ఘంటసాల గారు ఆలపించిన

భగవద్గీత

3వ భాగము

**విభూతియోగము,
విశ్వరూప సందర్శనయోగము,
భక్తియోగము, క్షేత్ర, క్షేత్రజ్ఞ విభాగ
యోగములు**

సమర్పణ
'గానశేఖర', 'గానసుధాకర'
మాస్టర్ టి. శరత్‌చంద్ర
వ్యవస్థాపకులు
ఘంటసాల స్మారక పీఠం, శ్రీకాకుళం.
ఫోన్ : 98490 83934, 92465 83934



55 మహర్షయస్సప్తపూర్వే, చత్వారోమనవస్తథా
మద్భావామానసాజాతా, యేషాంలోకఇమాఃప్రజాః ॥

కశ్యపాది మహర్షి సప్తకము, సనకసనందనాదులు, స్వయంభువాది మనువులు నావలననే జన్మించిరి. పిమ్మట వారివలన ఎల్లలోకమందలి సమస్త భూతములు జన్మించెను.

56 మచ్చిత్తామద్గతప్రాణాః, బోధయన్తఃపరస్పరమ్
కథయన్తశ్చమాంనిత్యం, తుష్యన్తిచరమన్తిచ ॥

పండితులు నాయందు చిత్తముగలవారై నాయందే తమ ప్రాణములుంచి నా మహిమానుభావ మెరింగి ఒకరికొకరు ఉపదేశములు గావించుకొనుచు బ్రహ్మానందము ననుభవించుచున్నారు.

57 అహమాత్మాగుడాకేశా, సర్వభూతాశయస్థితః,
అహమాదిశ్చమధ్యంచా, భూతానామన్తఏవచా ॥

సమస్తభూతముల మనస్సులందున్న పరమాత్మ స్వరూపుడను నేనే. వాని ఉత్పత్తి, పెంపు నాశములకు నేనే కారకుడను.

58 వేదానాంసామవేదోస్మి, దేవానామస్మివాసవః
ఇంద్రియాణాంమనశ్చాస్మి, భూతానామస్మిచేతనా ॥

వేదములలో సామవేదము, దేవతలలో దేవేంద్రుడు, ఇంద్రియములలో మనస్సు, ప్రాణులందలి బుద్ధి నేనే.

59 ప్రహ్లాదశ్చాస్మిదైత్యానాం, కాలఃకలయతామహమ్
మృగాణాంచమృగేన్ద్రోహం, వైనతేయశ్చపక్షిణామ్ ॥

రాక్షసులలో ప్రహ్లాదుడు, గణికులలో కాలము, మృగములలో సింహము, పక్షులలో గరుత్మంతుడు నేనే.

60 యద్యద్విభూతిమత్సత్త్వం, శ్రీమదూర్జితమేవవా
తత్తదేవావగచ్ఛత్వం, మమతేజోంశసంభవమ్ ॥

లోకమునందు ఐశ్వర్యయుక్తమై, పరాక్రమయుక్తమై, కాంతియుక్తమైన సమస్త వస్తువులు నా తేజోభాగము వలననే సంభవములు.

61 పశ్యమేపార్థరూపాణి, శతశోథసహస్రశః
నానావిధానిదివ్యాని, నానావర్ణాకృతీనిచా ॥

పార్థా! దివ్యములై, నానావిధములై, అనేక వర్ణములై, అనేక విశేషములు గల నా స్వస్వరూపమును కనులార దర్శింపుము.

ప్రభో! కృష్ణా

62 పశ్యామిదేవాంస్తవదేవదేహే, సర్వాంస్తథాభూతవిశేషసంఘాన్
బ్రహ్మాణమీశంకమలాసనస్థమ్, ఋషీంశ్చసర్వా నురగాంశ్చదివ్యాన్
అనేకబాహూదరవక్త్రనేత్రం, పశ్యామిత్వాంసర్వతోఅనన్తరూపమ్
నాన్తం, నమధ్యం, నపునస్తవాదిం, పశ్యామివిశ్వేశ్వర విశ్వరూపా
దంష్ట్రాకరాళానిచతేముఖాని, దృష్ట్వైవకాలానలసన్నిభాని
దిశోనజానేనలభేచశర్మా, ప్రసీదదేవేశజగన్నివాసా ॥

దేవా! ఎల్లదేవతలు, ఎల్లప్రాణులు, బ్రహ్మాదులు, ఋషీశ్వరులు, వాసుకి మొదలగుగాగల యెల్ల సర్పములూ నీయందు నాకు గోచరమగుచున్నవి. ఈశ్వరా! నీ విశ్వరూపము అనేక బాహువులతో, ఉదరములతో, ముఖములతో ఒప్పియున్నది. అట్లయ్యుయు నీ ఆకారమున ఆద్యంత మధ్యమములను గుర్తింపజాలకున్నాను. కోరలచే భయంకరమై, ప్రళయాగ్ని సమానములైన నీ ముఖములను చూచుటవలన నాకు దిక్కులు తెలియకున్నవి. కాన ప్రభో! నాయందు దయయుంచి నాకు ప్రసన్నుడవు కమ్ము కృష్ణా! ప్రసన్నుడవు కమ్ము.

అర్జునా!

63 కాలోస్మిలోకక్షయకృత్ప్రవృద్ధో,
లోకాన్సమాహర్తుమిహప్రవృత్తః
ఋతేపిత్వాంనభవిష్యంతిసర్వే,
యేవస్థితాఃప్రత్యనీకేషుయోధాః ॥

అర్జునా! ఈ ప్రపంచమునెల్ల నశింపజేయు బలిష్ఠమైన కాలస్వరూపుడను నేనే. ఈ యుద్ధమునకు సిద్ధపడినవారిని నీవు చంపకున్ననూ బ్రతుకగల వారిందెవ్వరునూ లేరు.

64 ద్రోణంచభీష్మంచజయద్రథంచా,
కర్ణంతథాన్యానపియోధవీరాన్
మయాహతాంస్త్వంజహిమావ్యథిష్ఠా,
యుద్ధ్యస్వజేతాసిరణేసపత్నాన్ ॥

ఇప్పటికే ద్రోణ, భీష్మ, జయద్రథ కర్ణాది యోధ వీరులు నాచే సంహరింపబడిరి. ఇక మిగిలిన శత్రువీరులను నీవు సంహరింపుము.

65 కిరీటినంగదినంచక్రహస్తం, ఇచ్ఛామిత్వాంద్రష్టుమహంతథైవ
తేనైవరూపేణచతుర్భుజేన, సహస్రబాహోభవవిశ్వమూర్తే ॥

అనేక భుజములు గల నీ విశ్వరూపమును ఉపసంహరించి, కిరీటము, గద, చక్రము ధరించిన నీ సహజ సుందరమైన స్వరూపమును దర్శింప గోరుచున్నాను కృష్ణా...

66 సుదుర్దర్శమిదంరూపం, దృష్టవానసియన్మమ
దేవాఅప్యస్యరూపస్య, నిత్యందర్శనకాంక్షిణః ॥

అర్జునా! నీవు దర్శించిన ఈ నా స్వరూపమును ఎవ్వరునూ చూడజాలరు. ఈ విశ్వరూపమును దర్శింప దేవతలందరునూ సదా కోరుచుందురు.

67 మయ్యావేశ్యమనోయేమాం, నిత్యయుక్తాఉపాసతే
శ్రద్ధయాపరయోపేతా, స్తేమేయుక్తతమామతాః ॥

ఎవరు నాయందే మనస్సు లగ్నము చేసి, శ్రద్ధాభక్తులతో నన్ను ధ్యానించుచున్నారో అట్టివారు అత్యంతము నాకు ప్రీతిపాత్రులు. వారే ఉత్తమ పురుషులు.

68 శ్రేయోహిజ్ఞానమభ్యాసాత్, జ్ఞానాద్ధ్యానంవిశిష్యతే
ధ్యానాత్కర్మఫలత్యాగః, త్యాగాచ్ఛాంతిరనంతరమ్ ॥

అభ్యాసయోగము కన్న జ్ఞానము, జ్ఞానము కన్న ధ్యానము, దానికన్న కర్మఫలత్యాగము శ్రేష్ఠము. అట్టి త్యాగమువల్ల సంసార బంధనము తొలగి, మోక్షప్రాప్తి సంభవించుచున్నది.

69 అనపేక్షశ్శుచిర్దక్షః, ఉదాసీనోగతవ్యథః
సర్వారంభపరిత్యాగీ, యోమద్భక్తస్సమేప్రియః ॥

ఎవరు కోరికలు లేనివాడై, పవిత్రుడై, పక్షపాతరహితుడై, భయమును వీడి, కర్మఫలత్యాగియై నాకు భక్తుడగునో, అట్టివాడు నాకు మిక్కిలి ప్రీతిపాత్రుడు.



70 సమఃశత్రౌచమిత్రేచా, తథామానవమానయోః
శీతోష్ణసుఖదుఃఖేషూ, సమస్సంగవివర్జితః ।
తుల్యనిన్దాస్తుతిర్మౌనీ, సంతుష్టోయేనకేనచిత్
అనికేతఃస్థిరమతిః, భక్తిమాన్మేప్రియోనరః ॥

శత్రుమిత్రులయందును, మానావమానములయందును, శీతోష్ణ సుఖ దుఃఖాదులయందును సమబుద్ధి కలిగి సంగ రహితుడై, నిత్యసంతుష్టుడై, చలించని మనస్సు గలవాడై, నాయందు భక్తిప్రపత్తులు చూపు మానవుడు నాకు ప్రీతిపాత్రుడు.

71 ఇదంశరీరంకౌన్తేయా, క్షేత్రమిత్యభిధీయతే
ఏతద్యోవేత్తితంప్రాహుః, క్షేత్రజ్ఞఇతితద్విదః ॥

అర్జునా! దేహము క్షేత్రమనియు, దేహము నెరిగినవాడు క్షేత్రజ్ఞుడనియు పెద్దలు చెప్పుదురు.

72 అధ్యాత్మజ్ఞాననిత్యత్వం, తత్త్వజ్ఞానార్థదర్శనం
ఏతత్జ్ఞానమితిప్రోక్తం, అజ్ఞానంయతతోన్యథాః ॥

ఆత్మజ్ఞానమునందు మనస్సు లగ్నము చేయుట, మోక్షప్రాప్తి యందు దృష్టి కలిగియుండుట, జ్ఞానమార్గములనియు, వానికి ఇతరములైనవి అజ్ఞానము లనియు చెప్పబడును.

73 కార్యాకారణకర్తృత్వే, హేతుఃప్రకృతిరుచ్యతే
పురుషస్సుఖదుఃఖానాం, భోక్తృత్వేహేతురుచ్యతే ॥

ప్రకృతిని 'మాయ'యని యందురు. అది శరీర సుఖదుః ఖాదులను తెలియజేయును. క్షేత్రజ్ఞుడు, ఆ సుఖదుఃఖములను అనుభవించుచుండును.

74 సమంసర్వేషుభూతేషూ, తిష్ఠన్తంపరమేశ్వరం
వినశ్యత్స్వవినశ్యన్తం, యఃపశ్యతిసపశ్యతి ॥

శరీరము నశించినను తాను నశింపక, యెవడు సమస్త భూతము లందున్న పరమేశ్వరుని చూచునో, వాడే యెరిగినవాడు.

75 అనాదిత్వాన్నిర్గుణత్వాత్, పరమాత్మాయమవ్యయః
శరీరస్థోపికౌంతేయా, నకరోతినలిప్యతే ॥

అర్జునా! గుణనాశనరహితుడైనవాడు పరమాత్మ. అట్టి పరమాత్మ దేహాంతర్గతుడయ్యును, కర్మలనాచరించువాడు కాడు.

76 యథాప్రకాశయత్యేకః, కృత్స్నంలోకమిమంరవిః
క్షేత్రం క్షేత్రీ తథాకృత్స్నం, ప్రకాశయతి భారత ॥

పార్థా! సూర్యుడొక్కడే యెల్ల జగత్తులను ఏ విధముగా ప్రకాశింప జేయుచున్నాడో, ఆ విధముగనే క్షేత్రజ్ఞుడు యెల్ల దేహములను ప్రకాశింపజేయుచున్నాడు.

ఇది ఉపనిషత్తుల సారాంశమైన గీతాశాస్త్రమందు, శ్రీకృష్ణుడు అర్జునున కుపదేశించిన విభూతియోగము, విశ్వరూపసందర్శన యోగము, భక్తియోగము, క్షేత్ర, క్షేత్రజ్ఞ విభాగయోగములు సమాప్తము.



పద్మశ్రీ ఘంటసాల గారు ఆలపించిన

భగవద్గీత

4వ భాగము

గుణత్రయ విభాగ, పురుషోత్తమ ప్రాప్తి, దేవాసుర సంపద్విభాగ, శ్రద్ధాత్రయవిభాగ, మోక్షసన్యాస యోగములు

సమర్పణ
'ధ్యాన ఘంటసాల', 'గానగంధర్వ'
మాస్టర్ టి. శరత్‌చంద్ర
ధ్యాన ప్రచారకులు

ధ్యాన సంగీత ప్రచార సంస్థ, హైదరాబాద్
ఫోన్ : 98490 83934, 92465 83934



77 పరంభూయఃప్రవక్ష్యామి, జ్ఞానానాంజ్ఞానముత్తమం
యజ్ఞాత్వామునయస్సర్వే, పరాంసిద్ధిమితోగతాః ॥

జ్ఞానార్జనమున మహనీయులైన ఋషీశ్వరులు మోక్షమును పొందిరి. అట్టి మహత్తరమైన జ్ఞానమును నీకు ఉపదేశించు చున్నాను.

78 సర్వయోనిషుకౌంతేయా, మూర్తయస్సంభవంతియాః
తాసాంబ్రహ్మమహద్యోనిః, అహంబీజప్రదఃపితా ॥

అర్జునా! ప్రపంచమున జన్మించు ఎల్ల చరాచర సమూహము లకు ప్రకృతి తల్లి వంటిది, నేను తండ్రి వంటివాడను.

79 తత్రసత్త్వంనిర్మలత్వా, ప్రకాశకమనామయమ్
సుఖసఙ్గేనబధ్నాతి, జ్ఞానసఙ్గేనచానఘా ॥

అర్జునా! త్రిగుణములలో సత్త్వగుణము నిర్మలమగుటంజేసి, సుఖ జ్ఞానాభిలాషల చేత, ఆత్మను దేహమునందు బంధించు చున్నది.

80 రజోరాగాత్మకం విద్ధి, తృష్ణాసఙ్గసముద్భవమ్
తన్నిబధ్నాతి కౌన్తేయ, కర్మసఙ్గేన దేహినమ్ ॥

ఓ కౌంతేయా! రజోగుణము కోరికలయందు అభిమానము అనురాగము పుట్టించి, ఆత్మను బంధించుచున్నది.

81 తమస్త్వజ్ఞానజం విద్ధి, మోహనం సర్వదేహినామ్
ప్రమాదాలస్యనిద్రాభిః, తన్నిబధ్నాతి భారత ॥

అర్జునా! అజ్ఞానము వలన పుట్టునది తమోగుణము, అది సర్వప్రాణులను మోహింపచేయునది. ఆ గుణము, మనుజుని అలస్యముతోను, అజాగ్రత్తతోను, నిద్రతోను బద్ధునిచేయును.

82 మానావమానయోః, తుల్యస్తుల్యోః మిత్రారిపక్షయోః
సర్వారంభపరిత్యాగీ, గుణాతీతస్స ఉచ్యతే ॥

మానావమానములయందు, శత్రుమిత్రులయందు సమమైన మనస్సు గలవానిని త్రిగుణాతీతుడందురు.

83 ఊర్ధ్వమూలమధశ్శాఖం, అశ్వత్థం ప్రాహురవ్యయమ్
ఛన్దాంసి యస్య పర్ణాని, యస్తం వేద స వేదవిత్ ॥

బ్రహ్మమే మూలముగా విస్తృతమైన అహంకారము కొమ్మలుగా గల అశ్వత్థవృక్షము అనాది అయినది. అట్టి సంసారవృక్షమునకు వేదములు ఆకులు వంటివి. అట్టిదాని నెరింగినవాడే వేదార్థము నెరింగినవాడు.

84 నతద్భాసయతే సూర్యో, న శశాఙ్కో న పావకః
యద్గత్వా న నివర్తన్తే, తద్ధామ పరమం మమ

పునరావృత్తి రహితమైన మోక్షపదము, సూర్యచంద్రాగ్నుల ప్రకాశమున కతీతమై, నా ఉత్తమ పదమై యున్నది.

85 అహం వైశ్వానరో భూత్వా, ప్రాణినాం దేహమాశ్రితః
ప్రాణాపానసమాయుక్తః, పచామ్యన్నం చతుర్విధమ్ ॥

దేహాలందు జఠరాగ్నిస్వరూపుడనై, నేను భుజించు భక్ష్య, భోజ్య, చోష్య, లేహ్య పదార్థముల జీర్ణము చేయుచున్నాను.

86 తేజక్షమాధృతిశ్శౌచం, అద్రోహోనాతిమానితా
భవన్తిసంపదందైవీం, అభిజాతస్యభారతా ॥
దమ్భోదర్పోభిమానశ్చ, క్రోధఃపారుష్యమేవచా
అజ్ఞానంచాభిజాతస్యా, పార్థా! సంపదమాసురీమ్ ॥

పార్థా! సాహసము, ఓర్పు, ధైర్యము, శుద్ధి, ఇతరుల వంచింప కుండుట, కావరము లేకయుండుట మొదలగు గుణములు దైవాంశ సంభూతులకుండును. అట్లే డంభము, గర్వము, అభిమానము, క్రోధము, కఠినపు మాటలాడుట, అవివేకము, మొదలగు గుణములు రాక్షసాంశమున బుట్టిన వారికుండును.

87 త్రివిధంనరకస్యేదం, ద్వారంనాశనమాత్మనః
కామఃక్రోధస్తథాలోభః, తస్మాదేతత్త్రయంత్యజేత్ ॥

కామ, క్రోధ, లోభములు ఆత్మను నాశనము చేయును. అవి నరకప్రాప్తికి హేతువులు కావున, వానిని వదలి వేయవలెను.



88 యశ్శాస్త్రవిధిముత్సృజ్య, వర్తతేకామకారతః
నససిద్ధిమవాప్నోతి, నసుఖం, నపరాంగతిమ్ ॥

శాస్త్రవిషయముల ననుసరింపక యిచ్ఛామార్గమున ప్రవర్తించువాడు సుఖసిద్ధులను పొందజాలడు. పరమపదము నందజాలడు.

89 త్రివిధాభవతిశ్రద్ధా, దేహినాంసాస్వభావజా
సాత్త్వికీరాజసీచైవ, తామసీచేతితాంశృణు ॥

జీవులకు గల శ్రద్ధ, పూర్వజన్మవాసనాబలము వలన లభ్యము. అది రాజసము, సాత్త్వికము, తామసములని మూడు విధములుగా నున్నవి.

90 యజన్తేసాత్త్వికాదేవాన్, యక్షరక్షాంసిరాజసాః
ప్రేతాన్భూతగణాంశ్చాన్యే, యజన్తేతామసాజనాః ॥

సత్త్వగుణులు దేవతలను, రజోగుణులు యక్షరాక్షసులను, తమోగుణులు భూతప్రేతగణంబులను శ్రద్ధాభక్తులతో పూజించు చుందురు.

(91) అనుద్వేగకరంవాక్యం, సత్యంప్రియహితంచయత్
స్వాధ్యాయాభ్యసనంచైవ, వాఙ్మయంతపఉచ్యతే ॥

ఇతరుల మనస్సుల నొప్పించనిదియు, ప్రియము, హితములతో కూడిన సత్యభాషణము, వేదాభ్యాసము మొదల్గునవి, వాచకతపస్సని చెప్పబడును.

(92) కామ్యానాంకర్మణాన్యాసం, సన్యాసంకవయోవిదుః
సర్వకర్మఫలత్యాగం, ప్రాహుస్త్యాగంవిచక్షణాః ॥

కోర్కెతోకూడిన కర్మల నాచరించకుండుట సన్యాసమనియు, కర్మఫలము, ఈశ్వరార్పణ మొనర్చుట త్యాగమనియు పెద్దలు చెప్పుదురు.

(93) అనిష్టమిష్టంమిశ్రంచ, త్రివిధంకర్మణఃఫలమ్
భవత్యత్యాగినాంప్రేత్య, నతుసన్యాసినాంక్వచిత్ ॥

కర్మఫలములు - ప్రియములు, అప్రియములు, ప్రియాప్రియములని మూడు విధములు. కర్మఫలము కోరినవారు జన్మాంతరములందు ఆ ఫలములను పొందుచున్నారు. కోరని వారు ఆ ఫలములను జన్మాంతరమున పొందజాలకున్నారు.

(94) ప్రవృత్తించనివృత్తించ, కార్యాకార్యేభయాభయే
బంధంమోక్షంచయావేత్తి, బుద్ధిస్సాపార్థసాత్త్వికీ ॥

అర్జునా! కర్మమోక్షమార్గములు, కర్తవ్య భయాభయములు, బంధమోక్షములు, ఏ జ్ఞానమెరుగుచున్నదో అది సత్త్వగుణ సమన్వితమని ఎరుగుము.

(95) ఈశ్వరస్సర్వభూతానాం, హృద్దేశేర్జునతిష్ఠతి
భ్రామయన్సర్వభూతాని, యంత్రారూఢానిమాయయా ॥

ఈశ్వరుడు యెల్ల భూతములకు నియామకుడై, ప్రాణుల హృదయము నందున్నవాడై, యంత్రగాడు బొమ్మలనాడించు రీతిగా ప్రాణుల భ్రమింపజేయుచున్నాడు.

(96) సర్వధర్మాన్పరిత్యజ్య, మామేకంశరణంవ్రజ
అహంత్వాసర్వపాపేభ్యో, మోక్షయిష్యామిమాశుచః ॥

సమస్త కర్మల నాకర్పించి, నన్నే శరణువేడిన ఎల్ల పాపముల నుండి నిన్ను విముక్తుని గావింతును. నీవు చింతింపకుము.

97 యఇదంపరమంగుహ్యం, మద్భక్తేష్వభిదాస్యతి
భక్తింమయిపరాంకృత్వా, మామేవైష్యత్యసంశయః ॥

ఎవడు పరమోత్కృష్టమైనదియు, పరమరహస్యమైన ఈ గీతాశాస్త్రమును నా భక్తులకుపదేశము చేయుచున్నాడో వాడు మోక్షమున కర్హుడు.

98 కచ్చిదేతచ్ఛ్రుతంపార్థా, త్వయైకాగ్రేణచేతసా
కచ్చిదజ్ఞానసమ్మోహః, ప్రనష్టస్తేధనంజయా ॥

ధనంజయా! పరమగోప్యమైన ఈ గీతాశాస్త్రమును చక్కగా వింటివా? నీ అజ్ఞాన జనితమైన అవివేకము నశించినదా?

కృష్ణా!

99 నష్టోమోహస్మృతిర్లబ్ధ్వా, త్వత్ప్రసాదాన్మయాచ్యుతా
స్థితోస్మిగతసందేహః, కరిష్యేవచనం తవా ॥

అచ్యుతా! నా అవివేకము నీ దయవలన తొలగెను. నాకు సుజ్ఞానము లభించినది. నాకు సందేహములన్నియూ తొలగినవి. నీ ఆజ్ఞను శిరసావహించెదను.

100 యత్రయోగీశ్వరఃకృష్ణో, యత్రపార్థోధనుర్ధరః
తత్రశ్రీర్విజయోభూతిః, ధృవానీతిర్మతిర్మమా ॥

యోగీశ్వరుడగు శ్రీకృష్ణుడు, ధనుర్ధారియగు అర్జునుడు, ఎచట నుందురో, అచట సంపద, విజయము, ఐశ్వర్యము, స్థిరమగు నీతి యుండును.

101 గీతాశాస్త్రమిదంపుణ్యం, యఃపఠేత్ప్రయతఃపుమాన్
విష్ణోపదమవాప్నోతి, భయశోకాదివర్జితః ॥

గీతాశాస్త్రమును ఎవరు పఠింతురో వారు భయశోకాది వర్జితులై విష్ణు సాయుజ్యమును పొందుదురు.

ఇది ఉపనిషత్తుల సారాంశమైన గీతాశాస్త్రమునందు శ్రీకృష్ణుడు అర్జునున కుపదేశించిన, గుణత్రయ విభాగ, పురుషోత్తమ ప్రాప్తి, దేవాసుర సంపద్విభాగ, శ్రద్ధాత్రయవిభాగ మోక్షసన్యాసయోగములు సర్వమూ సమాప్తము.




ఓం... సర్వేజనాసుఖినోభవంతు,
సమస్తసన్మంగళానిసంతు
అసతోమాసద్గమయా
తమసోమాజ్యోతిర్గమయా
మృత్యోర్మాఅమృతంగమయా
ఓం... శాంతి శాంతి శాంతిః

చంకనెత్తుకపెంచి చదువు చెప్పించిన
దాత భీష్ముడు నాకు తాతగాదె !
ప్రీతిమై దాచక విలువిద్యనంత నా
కొప్ప నేర్పిన ద్రోణుడొజ్జగాదె !
పాండవేతరులై పగతురైనను గాని
కౌరవుల్ నా బంధుగులరు కాదె !
ఎదరి పక్షంబులో కదలాడు శల్యుండు
మాద్రేయులకు మాకు మామగాదె !
ద్రోణ సుతుడును, కృపుడును తోటివారె
ఎల్లవారలు నావారె యెద దలంప
కానివారలు లేరయ్య కదనమందు
వారి దునుమంగ తరమౌనె వనజనాథ !

సమర్పణ : శ్రీ ధ్యానమైన శ్రీరాములు గారు
ట్రస్టీ, పిరమిడ్ స్పిరిచ్యువల్ ట్రస్ట్, హైద్రాబాద్

ఓం నమో నారాయణాయ







ఓం నమో భగవతే వాసుదేవాయ